# సూర్య

అనంతపురం | శ్రీ సత్యసాయి

బుధవారం | 14 ఫిబ్రవరి 2024 | పేజీలు 11


ఆధునిక వైద్యసేవలు అందించేలా

కలెక్టర్ అరుణ్ బాబు

# ప్రభుత్వ ఆసుపత్రులు ఉండాలి



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పేదలకు ఆధునిక వైద్య సేవలు అందాలనే ప్రభుత్వ లక్ష్యం దిశగా ఆసుపత్రులు, వైద్యుల సేవలు ఉండాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో హిందూపురం ఆసుపత్రి సూపర్డెంట్ రోహిల్ కుమార్, డిసిహెచ్ఓ తిపేంద్ర నాయక్, లక్ష్మీకాంతరెడ్డి, గంగిరెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రులలో ఆధునిక సదుపాయాలు, వైద్య సిబ్బంది నియామకం, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తదితర కార్యక్రమాలు అమలు చేస్తోందని, వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆసుపత్రికి కావలసిన అన్ని మౌలిక వసతులు కల్పించడానికి ఈరోజు పలు

మిగతా 3లో

కథనం-1

# మర్మమేమిటి జీవ?




- కర్ణాటక తమిళనాడులో ట్రస్టులు
- అక్కడి బిక్షగాళ్ల పేరుతో బ్యాంక్ అకౌంట్లు

లెక్కలేనంత అవినీతి చేసేయడం దాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఏదో కొత్త అవతారం ఎత్తడం ఇదే ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న తంతు.. గుంతకల్లు నియోజకవర్గం ఆర్థిక కేంద్రంగా ఉన్న పామిడి పట్టణ సమీపంలోని ఓ మారుమూల గ్రామానికి చెందిన ఈ జీవా 2014 వరకు కనీసం అడ్రస్ కూడా లేదు. అలాంటిది ఏకంగా 2014లో రాజకీయ నాయకుడిగా అవతారం ఎత్తాడు. సేవా కార్యక్రమాల పేరుతో ప్రజల్లోకి దూసుకెళ్లాడు.

**పామిడి, మేజర్ న్యూస్**

వారే ప్రధాన ఆదాయ వనరు

హవాలా డబ్బులు మొత్తం వారి అకౌంట్లో నుంచే లావాదేవీలు

కోట్లకు పడగలెత్తిన ఆ "స్వామి"

## ఎమ్మెల్యే రేసులో ఉన్నాడని ప్రచారం

ఇక అక్కడి నుంచి ఆయన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. 2019 ఎన్నికల్లో ఏకంగా నాలుగు పార్టీలు మారి తన సత్తా ఏంటో చెప్పుకున్నాడు. అనంతరం తెలుగుదేశం పార్టీలో ఉంటూ ప్రస్తుతం ఎమ్మెల్యే రేస్‌లో ఉన్నాడని పెద్ద ఎత్తున ప్రచారం కూడా చేస్తున్నాడు. ఆయనకు అక్కడి స్థానికులు పూర్తి సహకారం అందిస్తుండడంతో రోజుకో కొత్త కార్యక్రమాన్ని చేసి కాలం దొబ్బేస్తున్నాడు.

ఇదంతా ఒకపక్క మాత్రమే మరో పెద్ద కోణం ఆయనలో దాగి ఉంది. ఏకంగా బినామీ పేర్లతో హవాలా డబ్బులతో ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న వైనం ఆయనలో దాగివున్న మరో కోణానికి నిదర్శనం. రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీ ఆయనకు అండదండలు ఉండడంతో ఆయన కార్యకలాపాలు యదేచ్ఛగా సాగిపోతున్నాయి.

02 పేజీలో



విండ్, సోలార్ పవర్ పార్కులకు ఏర్పాటుకు

# భూ ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా సంయుక్త కలెక్టర్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో విండ్, సోలార్ పవర్ పార్కులు ఏర్పాటు చేయడానికి భూ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో సోలార్ పవర్ పనుల భూ సేకరణకు సంబంధించిన అంశంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా పరిధిలో405 ఎకరాల భూ సేకరణ ప్రక్రియ పూర్తయిందని, ఆంధ్రప్రదేశ్ నూతన మరియు పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదాని సంస్థ పనులు చేపట్టిందన్నారు. 500 ఎండబ్ల్యూ చిత్రావతి పంపు హైడోర్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయడానికి

మిగతా 02

శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో

# ప్రాక్టికల్స్ వసూళ్లు




**ఇన్విజిలేటర్లను చెప్పి మంచి మార్కులు వేయిస్తామని విద్యార్థులకు ఆశ**

**ఒక్కో విద్యార్థి నుండి రూ.800 నుండి రూ.1200 వరకు వసూలు**

**అనంతపురము మేజర్ న్యూస్ :** ఇంటర్మీడియట్ విద్యార్థుల నుంచి అకాడమిక్ కోర్సుల పేరుతో సంవత్సరానికి రూ. 40 వేలు నుంచి రూ.80 వేలు వరకు వసూలు చేస్తున్న శ్రీచైతన్య జూనియర్ కళాశాల యాజమన్యం చివరకు ప్రాక్టికల్స్ పరీక్షలకు విద్యార్థులను వదిలిపెట్టడం లేదు. ఇంటర్మీడియెట్ బోర్డు నిబంధనల ప్రకారం ప్రాక్టికల్స్ పరీక్షలకు విద్యార్థుల నుంచి ఫీజు, డబ్బులు వసూలు చేయరాదు. కాని నగరంలోని ఆర్టీసి బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో మాత్రం సీనియర్ ఇంటర్మీడియెట్ ఎంపీసీ, బైసీపీ గ్రూపు విద్యార్థులతో ప్రాక్టికల్స్ పరీక్షలకు హాజరయయ్యే ఇన్విజిలేటర్లను మేనేజ్ చేసి మంచి మార్కులు వేయిస్తామని విద్యార్థులకు ఆశపెట్టి ఒక్కొక్క విద్యార్థి నుంచి రూ. 800 నుండి రూ. 1200 వరకు వసూలు చేసినట్లు సమాచారం. శ్రీచైతన్య కళాశాల యాజమాన్యమే

మిగతా 02

విధులపై ప్రత్యేక దృష్టి

# సారించాలి

- ఎన్నికల్లో నిత్యం అప్రమత్తంగా ఉండాలి
- పిఓ బుక్ ఖచ్చితంగా చదివి ప్రతి అంశాన్ని ఆకళింపు చేసుకోవాలి
- ఎన్నికల కమీషన్ ఇచ్చిన నిబంధనలు ప్రతి ఒక్కటి తప్పనిసరిగా పాటించాలి

## జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహించడం కోసం నోడల్ అధికారులు, ఏఎల్ఎంటీలు వారికి కేటాయించిన విధులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా నోడల్ అధికారులు, ఏఎల్ఎం టీలకు శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ శిక్షణలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిది యాదేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో నోడల్ అధికారుల పాత్ర ఎంతో ముఖ్యమైందన్నారు. ఎన్నికల కమీషన్ ఇచ్చిన నిబంధనలు ఎలాంటి మిస్ కాకుండా ప్రతి ఒక్కటి తప్పనిసరిగా పాటించాలన్నారు. అధికారులు ఎన్నికల్లో నిత్యం జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏఎల్ఎంటీలు పిఓ బుక్ ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ చదివాలని, ప్రతి అంశాన్ని పూర్తిస్థాయిలో ఆకళింపు చేసుకోవాలన్నారు. ప్రతి అంశంపై అవగాహన ఉండటం వల్ల ఏ సమస్యకు ఎలాంటి పరిష్కారం చూపించవచ్చో తెలుస్తుందన్నారు. పీఓ బుక్ చదవడం ద్వారా శిక్షణ ఇచ్చే అవకాశం ఉంటుందని, ఎన్నికల్లో శిక్షణ అనేది అత్యంత కీలకమన్నారు. అధికారులు ఎలాంటి రాజీ లేకుండా పని చేయాలని, మల్టిపుల్ రౌండ్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎన్నికలపై శిక్షణా

03

## కీటక జనిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచాలి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కీటక జనిత వ్యాధులపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి, వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వెంకటేష్ నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ దోమ కాటు వలన డేంగీ, మలేరియా, పైలేరియా, చికెన్ గునియా లాంటి ఎన్నో వ్యాధులు ప్రబులుతున్నాయని, వాటిని నిర్మూలించేందుకు ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. దోమ పుట్టకుండా, దోమ కుట్టకుండా తీసుకోవాల్సిన చర్యలను ప్రజలకు వివరించాలని చెప్పారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించే విధంగా ప్రజలకు దిశా నిర్దేశం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. క్షేత్ర స్థాయి సిబ్బంది తమకు నిర్దేశించిన రక్త పూతల లక్ష్యాన్ని పూర్తి చేసుకుంటున్నారా లేదా అనే అంశాన్ని పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, స్టాఫ్ నర్స్ సునీత, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులను సన్మానించిన చెన్నకేశవరెడ్డి బృందం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి తహాశీల్దార్ చంద్రశేఖర్ నాయక్‌ను, ఎంపీడీవో శ్రీనివాసరావుని మంగళవారం ప్రజానాయకుడు చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం నందు సన్మానించారు. అనంతరం చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ మండలంలో పట్టణంలో ప్రజలకు ఏమాత్రం ఇబ్బందులు కలిగించకుండా పార్టీలకు అతీతంగా సేవ చేయాలన్నారు. ఎందుకంటే ఎంతో నమ్మకంతో అధికారుల దగ్గరికి వచ్చి ఆవేదనతో కొంతమంది తెలిసి తెలియకుండా మాట్లాడుతుంటారు. అలాంటివి ఏమీ పట్టించుకోకుండా సాక్షాత్తుగా అందరికీ సమానంగా పని చేయండి అని తెలియజేశారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ మాకు మా దృష్టికి ఎవరైనా సమస్యలు తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చంద్రశేఖర్ రెడ్డి, నారాయణస్వామి నరసింహ, పార్టీ సీనియర్ నాయకుడు ఎద్దులపల్లి రామకృష్ణారెడ్డి, చుక్కల సూరి, కృష్ణారెడ్డి, రామచంద్ర, రజాక్, సప్లయర్ సల్లు పుల్లయ్య, ఉమేష్, నారప్ప, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య పరీక్షలు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మరియు ఆంధ్రప్రదేశ్ ఎరుకుల ప్రజా పోరాట సమితి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ యొక్క వైద్య శిబిరంలో పదుల సంఖ్యలో పామిడి చుట్టుపక్కల ప్రజలు గుండె వైద్య శిబిరానికి వినియోగించుకున్నందుకు చాలా సంతోషిస్తున్నామని మార్క్ సూపర్ స్పెషాలిటీ గుండె ఆసుపత్రి వారు దాదాపుగా 110 మందికి చికిత్స చేయగా దాంట్లో 16 మందికి గుండెపోటు వచ్చే లక్షణాలు ఉన్నందువలన ఉచిత స్టంట్ అండ్ బైపాస్ సర్జరీ గల చికిత్సకు ఆరోగ్యశ్రీ ద్వారా మరియు టెస్టు ద్వారా అన్ని ఉచితంగా చేపడతారని మార్క్ హాస్పిటల్ వారు తెలియజేయడమైనది. అనంతరం డాక్టర్లు ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం చేయడానికి ఎన్నో రోజుల నుంచి కష్టపడి ఈ కార్యక్రమాన్ని ముందు నుంచి నడిపించిన వారికి పేరు పేరు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవి చలపతి, గంగులప్ప గుజ్జల ముత్యాలమ్మ, సాకే గోవిందు, రాష్ట్ర అధ్యక్షులు మరియు యాడికి మండల అధ్యక్షుడు గంగన్న, లక్ష్మి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సుధీర్, బాలరాజు, మదనమోహన్ రెడ్డి, సత్య, ఎంపీటీసీ ఎద్దులపల్లి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ప్రాక్టికల్స్ వసూళ్లు

**మొదటి పేజీ తరువాయి :** ప్రాక్టికల్స్‌కు విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేయాలని చెప్పిందా లేక స్థానిక ప్రిన్సిపల్సే నిర్ణయం తీసుకుని వసూలు చేశారో కాని వందలాది మంది విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయిలు వసూలు చేయడం పై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. నారాయణ జూనియర్ కళాశాలలో కూడా ప్రాక్టికల్స్ కు విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు విమర్శలు ఉన్నాయి. సంబంధిత ఇంటర్మీడియట్ పరీక్షల విభాగం అధికారులు స్పందించి ప్రాక్టికల్స్ డబ్బులు వసూలు చేసిన ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## విండ్, సోలార్ పవర్ పార్కులకు ఏర్పాటుకు భూ ప్రక్రియ వేగవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి :** అదనపు భూమిని తాడిమర్రి మండలంలోని పెద్దకోట్లలో 24.82 ఎకరాలు కేటాయించాలన్నారు.. రామగిరి నందు300 ఎండబ్ల్యూ సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయడానికి 8.44 ఎకరాల భూమిని ఎస్ఇసిఐ వారికి కేటాయించాలని తెలిపారు. భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెట్ క్యాప్ ఎండి రమణారెడ్డి, ఉమ్మడి జిల్లాల నెట్ కేఫ్ అధికారి వేణుగోపాల్ రెడ్డి, ధర్మవరం, తాడిమర్రి, కనగానపల్లి, రామగిరి మండలాల రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులందరికి ఇన్‌పుట్ సబ్సిడి వెంటనే ఇవ్వాలి

### - ఎఐకెఎంఎస్ నాయకులు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** పంట నష్టపోయిన రైతులందరికి ఇన్‌పుట్ సబ్సిడి వెంటనే ఇవ్వాలని అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు తహాశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అతివృష్టి, అనావృష్టి వల్ల రైతులు పంటలు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, దీనివల్ల రైతాంగము వారి కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురవుతున్నార న్నారు. వ్యవసాయం కొరకు చేసిన అప్పులు తీర్చలేక రైతులు మానసికంగా కృంగిపోతున్నారని, మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి పంట నష్టపోయిన ప్రతి రైతుకి ఇన్‌పుట్ సబ్సిడి ఇచ్చి ఆదుకుంటారని హామీ ఇవ్వడం జరిగింది. కాని ఆయన ఇచ్చిన హామీ ఇంతవరకు అమలు జరగలేదు. ఇనపుట్ సబ్సిడి సంక్రాంతి పండుగలోపే ఇస్తారని హామీ ఇచ్చారు, ఇంతవరకు ఇవ్వలేదు, ఎన్నికలు దగ్గర పడుతున్నాయి, ఎన్నికల నోటిఫికేషన్ ఇస్తే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి రాకపోతే తీవ్రమైన అన్యాయమం జరుగుతుందన్నారు. కావున పంట నష్టపోయిన రైతులందరికి వెంటనే ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వవలసిందిగా కోరుచున్నా మన్నారు. ఈ విషయాన్ని మీ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల న్నారు. పంట నష్టపోయిన రైతులందరికి ఇన్‌పుట్ సబ్సిడి వెంటనే ఇవ్వాలని, రైతులకు అన్ని రకాల రుణాలు రద్దు చేయాలని, ఉపాధి హామీ పతకం ద్వారా పనులు కల్పించాలని, రోజుకు రూ.600లు కూలి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణ, రామాంజనేయులు, రంగయ్య, జక్కన్న, వెంకటేశులు, సామ్యుల్, రామాంజినేయులు, మహాలక్ష్మి, ఉమక్క, సావిత్రి, తదితరులు పాల్గోన్నారు.

# మర్మమేమిటి "జీవ"?

మొదటి పేజీ తరువాయి

ఈయన తమిళనాడు కర్ణాటక ప్రాంతాలలో బినామీ ట్రస్టు ఏర్పాటు చేసి అక్కడి నుంచి పెద్ద ఎత్తున హవాలా సొమ్మును బిచ్చగాళ్ళ పేరుతో లావాదేవీలను కొనసాగిస్తున్నాడు. పెనుగొండ సమీపంలో శ్రీ కైలాసం అతి ప్రాచీన గుడి ఉంది. అక్కడ వందల సంఖ్యలో బిచ్చగాళ్ళు ఉంటారు. వారి పేర్లతో బ్యాంక్ అకౌంట్ లను ఏర్పాటు చేసి వారి ద్వారా లావాదేవీలను ఎలాంటి అనుమానం లేకుండా ఆర్థిక వ్యవహారాలు మొత్తం చక్కబెడుతున్నాడు. మొట్టమొదట ఫేక్ అకౌంట్ లను ఏర్పాటు చేసి మొత్తం హవాలా డబ్బునంత అందులో జమ చేయిస్తాడు. వారి వద్ద నుంచి తాను సృష్టించిన అకౌంట్లోకి ఆ మొత్తం డబ్బును ట్రాన్స్ఫర్ చేయిస్తాడు. అక్కడి నుంచి యదేచ్ఛగా ఎలాంటి అనుమానం అభద్రత భావమే లేకుండా దర్జాగా వాటిని వాడుకుంటాడు. ప్రజలలో ఒక రకమైన భక్తి భావం సేవాభావాన్ని ఉప్పొంగించే విధంగా ఆయన వ్యవహార శైలి ఉండడంతో ఎవరికి ఎలాంటి అనుమానం లేకుండా మొత్తం కార్యకలాపాలను చిన్నపాటి అనుమానం లేకుండా సాగించేస్తున్నాడు.

### ప్రభుత్వ భూమి యథేచ్ఛగా కబ్జా

గజరాంపల్లి సమీపంలో కుట్టుమిషన్ యూనిట్ ఏర్పాటు చేశాడు. దీంతోపాటు తన వాహనాలను నిలిపేందుకు జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని యదేచ్ఛగా కబ్జా చేసి అక్కడ నిలుపుకుంటూ దర్జాగా వ్యవహరిస్తున్నాడు. ఇదంతా ప్రభుత్వ అధికారుల కనుసన్నలలోనే కొనసాగుతోందని పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల కాలంలో తాను నిర్వహిస్తున్న టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దీనికి ప్రస్తుత ప్రభుత్వమే కారణమంటూ పెద్ద ఎత్తున ప్రతిపక్ష పార్టీలు గగ్గోలు పెట్టాయి. వాస్తవానికి తన అనుచరులే దానిని తగులబెట్టి మొత్తం వ్యవహారాన్ని పక్కదోవ పట్టించి బురదజల్లే ప్రయత్నం చేశారు. దీనికి కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం యాక్టర్ సినిమాటోగ్రఫీ కూడా ఆయన కనుసన్నలలోనే సాగింది. అగ్ని ప్రమాదానికి సంబంధించి సి సీ టీవీ ఫుటేజ్ ఉన్న వాటిని బయట పెట్టకుండా తప్పించుకున్నారు. దీన్ని అసలు ఏమీ జరగకుండా మొత్తం వ్యవహారాన్ని తప్పుదోవ పట్టించేశారు.

### బినామీలతో వ్యవహారం

మొత్తం వ్యవహారమంతా పామిడికి చెందిన ఒకవ్యక్తి బినామీ వ్యవహారాన్ని కొనసాగిస్తుంటాడు. ఈయన ఆర్థిక లావాదేవీలకు మొత్తం వ్యవహారానికి ఈ అనే కర్త కర్మ క్రియ. ఇతను గతంలో మాజీ సర్పంచ్ వద్ద కూలి పనులు చేసుకుంటూ నైటీలు అమ్ముతూ చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. నేడు రూ.కోట్లకు అధిపతిగా మారాడు. దీనికి ప్రధాన కారణం బినామీ వ్యవహారమేనని పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా ఆరోపణలు ఉన్నాయి.

### ఈయనకు ఓ మాజీ ఎమ్మెల్యే పూర్తి సహకారం

వారు ప్రధానంగా ఒకరు అధికారపక్షం మరొకరు ప్రతిపక్షంలో ఉన్నా ఇదంతా కేవలం ప్రజలను మభ్యపెట్టి మోసం చేసేందుకు మాత్రమే కానీ ఆయన మాత్రం అతనికి పూర్తిస్థాయిలో అండదండలు అందించి ఆయనపై ఎలాంటి ఇబ్బంది కలగకుండా కనురెప్పలా కాపాడుకుంటూ వచ్చాడు. ఏమిటిది వ్యవహారమని ఆలోచిస్తున్నారా? ఆయన అధికారపక్షంలోని మాజీ ఎమ్మెల్యే ఇతను ప్రధాన ప్రతిపక్షంలో ముఖ్య నేత. ఇదంతా ఒకపక్క కొన్ని నెలల క్రితం కర్ణాటక నుంచి భారీ మొత్తంలో రూ. రెండు కోట్ల వరకు కర్ణాటక నుంచి హవాలా డబ్బులను తరలిస్తున్నారు. ఈ విషయానికి సంబంధించి ఆంధ్ర పోలీసులకు సమాచారం అందడంతో డబ్బులు వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. దీంతో విషయం తెలుసుకున్న ఈ జీవాకి మాజీ వైయస్సార్సీపి ఎమ్మెల్యేకు ఫోన్ చేసి వాహనాలను డబ్బులు తెస్తుంటే కియా ఫ్యాక్టరీ వద్ద పోలీసులు పట్టుకున్నారని దయచేసి వాటిని విడిపించాలని కోరగా ఆయన ఎలాంటి జంకు బొంకు లేకుండా డబ్బులను వాహనాలను విడిపించారు. వీరంతా కేవలం ప్రజలను మభ్యపెట్టి మోసం చేసేందుకు మాత్రమే ఒకటికంటే రెండు పార్టీలలో ఉంటారు. కానీ వీరు ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ జీవనాన్ని ముందుకు నడిపించుకుంటూ పోతుంటారు.

## బూదివర్తి ప్రాథమిక పాఠశాలలో సరోజినీ నాయుడు జయంతి వేడుకలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూదివర్తి ప్రాథమిక పాఠశాలలో సరోజిని నాయుడు జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయుల చన్న బసయ్య విద్యార్థులతో కలిసి సరోజిని నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించి అనంతరం మాట్లాడుతూ సరోజినీ నాయుడు 1879 ఫిబ్రవరి 13 హైదరాబాద్ లో జన్మించారని విద్య యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ కింగ్స్ కాలేజ్ లండన్ విద్యాభ్యాసం చేశారని ఆమె భారత జాతీయ ఉద్యమం మరియు భారత స్వతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారని విద్యార్థులకు తెలిపారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

### - సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ఎన్ లోకేష్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం మల్లికార్జున



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఆటో, హమాలి కార్మికులతో కలిసి గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎన్.లోకేష్ మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16వ తేదీ చేపట్టే బంద్‌లో ప్రతి ఒక్క కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధాలను అవలంబిస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. బ్రిటిష్ కాలంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్లు గా మార్చి కార్పొరేట్ సంస్థల చేతిలో కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చుతుందని మండిపడ్డారు. అందుకనే ఈ నెల 16వ తేదీ జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ అధ్యక్షులు పెద్దన్న, ఉపాధ్యక్షులు లింగన్న, హమాలి సభ్యులు, మల్లేష్, వెంకటేశులు, శశి, ఆటో యూనియన్ సభ్యులు బేకరీ తిప్పేస్వామి, అంజి, మకాశి తిప్పేస్వామి, గోవింద తదితరులు పాల్గోన్నారు.

## గిరిజన గురుకుల బాలికల కళాశాలలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా తనకల్లు మండలం లో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపిసి గ్రూపులలో ప్రవేశాల అర్హత పరీక్షకు విద్యార్థినిలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీలో 40 సీట్లు, బైపిసి లో 40 సీట్లు మొత్తం 80 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఇంగ్లీషు, తెలుగు మీడియంలో చదివిన గిరిజన బాలికలు దరఖాస్తు చేసుకోలేదు అర్హులని తెలిపారు. దరఖాస్తులు ఆన్లైన్ లో ఈ నెల 10 నుండి మార్చి 25 వరకు సమర్పించవచ్చునని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 7న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతాయని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు అనంతపురం సత్యసాయి జిల్లాల గిరిజన బాలికలు మాత్రమే అర్హులన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు పూర్తి వివరాల కోసం గురుకుల వెబ్సైట్ సంప్రదించాలని లేదా సెల్ నెం: 8309 00 5097కు సంప్రదించాలని గిరిజన సంక్షేమ అధికారి తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో సుబ్బరాజు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో భాగంగా మంగళవారం ఎంపీడీవో సుబ్బరాజు ఆధ్వర్యంలో మండలంలోని పోలింగ్ కేంద్రాలు ( 208, 209 , 210 ,211, 216, 217, 218, 219 మొత్తం 8 ) వెంకటాద్రి పల్లి, శీర్పి, విరుపాపల్లి, కోనాపురం మరియు గంగవరం గ్రామ పంచాయతీలలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉండ తగిన కనీస సౌకర్యాలను అనగా ర్యాంపు, విద్యుత్ సరఫరా, మరుగు దొడ్లు , త్రాగు నీరు, ముఖ పత్రములు (ఎఎంఎఫ్) తదితర వాటిని పరిశీలించి అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి మాధవ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బాలాజి, సుబ్బా రెడ్డీ, సంగప్ప, శ్రీ వాణీ, ప్రేమ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్ రైజర్స్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

### చిన్నారులకు ఉచితంగా పలకలు, పూజా సామాగ్రి



**బెళుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన బెలుగుప్పలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం శ్రీ పంచమిని పురస్కరించుకొని పాఠశాలలో చిన్నారులకు ఉచితంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించబడునని పాఠ శాల కరస్పాండెంట్ మారెన్న పేర్కొన్నారు. చదువుల తల్లి సరస్వతీ దేవి మాఘశుద్ధ పంచమి, శ్రీ పంచమి, వసంత పంచమిగా పిలవబడే రోజున చిన్నారులకు పేద పండితుల చేత అక్షరాభ్యాసం చేయిస్తే ఆ చిన్నారులు జీవితంలో ఉన్నతులుగా ఎదుగుతారన్నది నమ్మకం. కావున సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నేడు బుధవారం నిర్వహించే సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి వచ్చే చిన్నారులకు పలకలు పూజా సామాగ్రిని ఉచితంగా అందజేయబడునని, కావున చిన్నారులు గల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కస్పాండెంట్ మారెన్న కోరారు.

## ప్రతిపేదవానికి సంక్షేమ పథకాలు

### పట్టణంలో పర్యటించిన కేతిరెడ్డి సాయి ప్రతాప్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** ప్రతీపేదవానికి సంక్షేమ పథకాలు అంటూ తాడపత్రి పట్టణ పరిధిలోని 18 వార్డు నందు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి సాయి బుధవారంపర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం పథకాలు ప్రజలకు లబ్ధి పొందుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే లక్ష్యం అన్నారు.అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ఏకైక వైయస్సార్ ప్రభుత్వం అని తెలిపారు. ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో అనంత విద్యార్థి ప్రతిభ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జేఈఈ మెయిన్స్ మొదటి సెషన్ లో అనంతపురం నగరానికి చెందిన విద్యార్థి షేక్ ముజ్మిల్ మెరిశాడు. విద్యార్థి తల్లిదండ్రులు ప్రభుత్వ టీచర్లు కలిముల్లా , నజహత్ కౌసర్ లు పనిచేస్తున్నారు. వీరి కుమారుడైన షేక్ ముజమ్మిల్ 275/300 మార్కులతో 99.969 పర్సంటైల్ సాధించాడు. ముజ్మిల్ హైదరాబాదులోని నారాయణ జూనియర్ కాలేజి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 467/470 మార్కులు సాధించాడు.తన లక్ష్యం ఐఐటి సీటు సాధించడమేనని విద్యార్థి తెలిపారు.

## వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు కొండంత అండ

### - వైసిపి సమన్వయకర్త మెట్టు

### వందమంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలోని వైయస్సార్ ఆసరా పథకం ద్వారా డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. కొండంత అండ ప్రతి ఇంటిలో పండగ వాతావరణం అని, రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ప్రజాప్రతినిధులుతో చెక్కులను అట్టహాసంగా పంపిణి. వై.యస్.ఆర్ ఆసరా 4వ విడత సంబరాల్లో భాగంగా నేడు రాయదుర్గం నియోజకవర్గం లో కణేకల్ మండలం లో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో జరిగిన నాలుగో విడత వైయస్ఆర్ ఆసరా కార్యక్రమంలో పాల్గొని, కణేకల్ మండలంలోని మొత్తం 926 మహిళలకు పొదుపు సంఘాలకు 5.77కోట్లు మంజూరైనది. వై.యస్.ఆర్ ఆసరా చెక్కులను పొదుపు సంఘాల అక్కచెల్లెళ్లకు రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి, ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ పామిడి లిఖిత, పామిడి వీరాంజనేయులు అందజేశారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో అక్కచెల్లెమ్మలు సీఎం వైఎస్ జగన్ మోహన్రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి మాట్లాడుతూ. అక్క చెల్లెమ్మలకు అండగా ఉండాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి క్రాసింగ్ మ్యాట్ల ఆసరా పథకం ప్రవేశపెట్టి అక్క చెల్లెమ్మలకు అండగా దేశంలోనే ఏ ప్రభుత్వము అమలు చేయాని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ప్రజల పక్షాన నిలబడ్డ ముఖ్యమంత్రిని వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి గా చూడాలని ప్రతి ఒక్క అక్కచెల్లెమ్మలు ఎదురు చూస్తున్నారు అన్నారు. దాదాపు నియోజవర్గంలోని వంద మంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ గౌని ఉపేంద్రారెడ్డి, ఏఐడీసీ బ్యాంక్ చైర్మన్ లిఖిత పామిడి వీరాంజినేయులు, కణేకల్ పట్టణ కన్వీనర్ కేశవరెడ్డి, కణేకల్ మండల కన్వీనర్ చిక్కన్న, జడ్పీటిసి దాసర పద్మావతి, యర్రగుంట కేశవరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉషారాణి, గంగాధర్,హనుమంతరావు, ఎంపీపీ లు, సర్పంచులు, మహిళా సంఘాలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## విధులపై ప్రత్యేక దృష్టి సారించాలి

మొదటి పేజీ తరువాయి



కార్యక్రమాలు వెన్నెముక లాంటివని, ఎన్నికలను జాగ్రత్తగా నిర్వ హించేందుకు అధికారులు అంతా ఒక టీంగా పని చేయాల న్నారు.మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ కు సంబంధించి జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మొత్తం సిబ్బందిని గుర్తించాలన్నారు. అధికారుల లభ్యత, వారి వివరాలను తీసుకోవడం, డేటాను విశ్లేషించడం, సకాలంలో వారిని నియమించడం చేయాలన్నారు. ఈవీఎంలను సరైనరీతిలో భద్రపరచాలని, ఈవీఎంల రాండమై జేషన్, ఫంక్షనింగ్ ఎంతో ముఖ్యమన్నారు. ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ కి సంబంధించి ఎన్నికలలో ఉపయోగించాల్సిన అన్ని రకాల రవాణా అవసరాలకు అనుగుణంగా వాహనాలను గుర్తించాలన్నారు. బస్సులు, మినీ వాహనాలు ఎన్ని అవసరమవుతాయి అనేది ముందుగానే సరి చూసుకోవాలని, సంబంధిత ఆర్వోలతో మాట్లాడి పూర్తి వివరాలు సిద్ధం చేయాలన్నారు. అనంతపురం జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రంలో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు ముందుగానే చేపట్టాలని, ఈ విషయమై సంబంధిత ఆర్వో, డిఎస్పిలతో రిసెప్షన్ కేంద్రాన్ని తనిఖీ చేయాలని ఆర్అండ్బి ఎస్ఈని ఆదేశించారు. ఎన్నికల విధులను నిర్వర్తించే అధికారులందరి సామర్థ్యాన్ని పెంపొందించడం మరియు శిక్షణ కార్యక్రమాల కోసం ట్రైనింగ్ షెడ్యూల్ సిద్ధం చేయాలని, ఏ రోజు ఎవరికీ శిక్షణ ఇవ్వాలి అనేది ముందుగానే షెడ్యూల్ చేయాలని ఆదేశించారు. ఏరోజు ఎవరికీ శిక్షణ ఇవ్వాలి అనేది ఎన్నికల కమిషన్ తేదీలను ఇవ్వడం జరిగిందని, దానికి అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలు ఇవ్వాలన్నారు. మెటీరియల్ మేనేజ్మెంట్ కి సంబంధించి జిల్లా స్థాయిలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని రకాల మెటీరియల్‌లను ఏదీ మిస్ కాకుండా సేకరించాలని, సంబంధిత అధికారులకు మెటీరియల్ పంపిణీకి తగిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలును పకడ్బందీగా చేయాలన్నారు. ఎన్నికలవేళ హెల్ప్ లైన్ మరియు కాల్ సెంటర్ ఏర్పాటు చేసుకుని ఫిర్యాదులు ఏవి వస్తున్నాయి, వాటిని ఎవరికి పంపించాలి, ఫిర్యాదులకు ఎలాంటి రిపోర్టు అందించారు అనేది చూసుకుని ఎన్నికల కమీషన్ కు అన్ని వివరాలు పంపించాలన్నారు. బ్యాలెట్ పేపర్ ముద్రణకు సంబంధించి ప్రింటర్స్ గుర్తించడం చేయాలన్నారు. అధికారులు వారికి ఇచ్చిన విధులు ఏంటి అనేదానిపై శ్రద్ధ పెట్టాలని, ఎన్నికల్లో సమయం అనేది చాలా ముఖ్యమని, అలాంటి చోట విధులు కేటాయించడం అంటే అత్యంత కీలకంగా భావించాలన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ నీలమయ్య, డీఆర్డీఏ పిడి నరసింహారెడ్డి, డీపీఓ ప్రభాకర్ రావు, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, డిటిసి వీర్రాజు, ఎల్డిఎం సత్యరాజ్, మార్కెటింగ్ ఎడి చౌదరి, ఆర్అండ్బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిఐఓ రవిశంకర్, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రవీంద్ర, ఎన్నికల సెల్ డిటి రాజా, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, నోడల్ అధికారులు, ఏఎల్ఎంటీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వైద్యసేవలు అందించేలా ప్రభుత్వ ఆసుపత్రులు ఉండాలి

మొదటి పేజీ తరువాయి

నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఆక్సిజన్ లైసెన్సు, ఆసుపత్రి జనరేటర్ బ్రేకర్స్ పెద్దవి రిపేర్ చేయడాని కి, ఆసుపత్రి నందు దుప్పట్లు మార్చడానికి, శానిటే షన్ వర్క్, డి సి హెచ్ ఓ, ఆంధ్రప్రదేశ్ మెడికల్ విధాన్ పరిషత్ అధికారులతో, ఎన్జీవో సహకారంతో, ఆసుపత్రికి అవసరమైన పరికరాలు కొనుగోలు చేయడానికి కమిటీ ఆమోదంతో కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఆసుపత్రులకు వైద్యం కొరకు వచ్చే రోగులకు మంచి వాతావరణం, ట్రీట్మెంట్ ఉండేలా ఆసుపత్రులు ఉండాలన్నారు. ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ, క్యాజువాల్టీ, ఐసియూ, స్పెషాలిటీ వార్డులు, వివిధ విభాగాలను, వాటిలో మరుగుదొడ్లు శు భ్రంగా ఉండాలని, శానిటేషన్ మెరుగుపడాలి అని సూచించారు. ఆసుపత్రి నందు ఓపి శాతం పెరగాలని తెలిపారు.ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ప్రసవాలు జరగాలని తెలిపారు. అక్టోబర్ 5వ తేదీన జరిగిన సమావేశంలో ఆర్తోపెడిక్ రోగులకు రెండు లక్షల రూపాయలు విలువ చేసే డ్రిల్లింగ్ మిషన్ కొనుగోలు చేయడం జరిగిందని లక్ష్మీ కాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఎంహెచ్వో, సెల్వి ఆంటోని, హిందూపురం ఆసుపత్రి హెడ్ నర్స్ సౌదా మునిష్ లు పాల్గొన్నారు.



## పూలకుంట పంచాయతీలో 'పల్లెకు పోదాం'

**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాసులు ఆదేశాలకు మేరకు, ప్రధాని మోదీ నేతృత్వంలో అమలు చేయబడుతున్న అనేక సంక్షేమ పథకాలను అట్టడుగు స్థాయి వారికి చేరవేసే క్రమంలో నిర్వహిస్తున్న "పల్లెకు పోదాం" ( గావ్ చలో అభయాన్) గుమ్మగట్ట మండలం పూలకుంట గ్రామ పంచాయతీలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటిస్తూ కార్యకర్తలను కలిసి స్థానికంగా పోలింగ్ బూత్ యొక్క కమిటీల వివరాలను మరియు కేంద్ర ప్రభుత్వం మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను, అభివృద్ధిని వివరిస్తూ, 500సంవత్సరాల కృషికి ప్రధాని మోదీ చొరవతో అయోధ్యలో భవ్య రామ మందిర నిర్మాణం పూర్తి చేసిన సందర్భంగా మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి గ్రామస్తుల ద్వారా ధన్యవాదాలు తెలియ చేయడం జరిగింది. అలాగే కార్యకర్తల నుండి స్థానిక పోలింగ్ బూత్ వివరాలు సేకరిస్తూ, క్యాలెండర్స్, కరపత్రాలను పంచుతూ బూత్ కమిటీ సభ్యులను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాని, జాతీయ ప్రశిక్షణ అభయాన్ కన్వీనర్ ఎన్ సి శ్రీనివాస్, ఉమేష్, లక్ష్మణ్, రాధాకృష్ణ, తిమ్మప్ప, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభివృద్ధి ముఖ్యం



**: కేతిరెడ్డి పెద్దారెడ్డి**

**- పలు సచివాలయాలు ప్రారంభం**

యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలోని నంబర్ రెండు మరియు మూడు సచివాలయం మంగళవారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం కమలపాడులోని మరో సచివాలయాన్ని ప్రారంభించి ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సచివాలయాలు ప్రజలకు ఎంతోగా ఉపయోగపడతాయన్నారు. ప్రజల అభివృద్ధి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమన్నారు. అనంతరం రైతు భరోసా అమ్మఒడితో పాటు నవరత్నాలు ప్రవేశపెట్టిన ఘనత మన ముఖ్యమంత్రి అన్నారు. ముఖ్యంగా ఈ సచివాలయాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఏ ఒక్కరికి కుల మత భేద పార్టీలకు అతీతంగా అందరికీ ఈ సచివాలయాలు ఉపయోగపడతాయని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. ఎవరు మంచి చేస్తే వాళ్ళని మనం మర్చిపోకుండా వచ్చే ఎన్నికల్లో కూడా జగన్మోహన్ రెడ్డికే ముఖ్యమంత్రి చేస్తే మనకు మరిన్ని పథకాలు వచ్చేలా అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బాలా రమేష్ బాబు, బొంబాయి, రమేష్ నాయుడు, పంచ కట్టు వెంకటరామిరెడ్డి, బోగాతి, బ్రహ్మానంద రెడ్డి, కొట్టే వెంకటరామిరెడ్డి, అవుకు నాగరాజు, రామ్మోహనం, బోయ తిరుపతి, చిక్కేపల్లి జెసి నారాయణరెడ్డి, రామాంజుల్ రెడ్డి, డిప్పుల్ శంకర్ తో పాటు తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేయూత నిచ్చాం... ఆసరాగా నిలిచాం

**మహిళల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు**

**మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం కృషి**

**అనంతపురం ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త పిడి రంగయ్య**



శెట్టూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రం నందు మంగళవారం తహశీల్దార్ కార్యాలయ ఆవరణ నందు ఎంపీపీ లక్ష్మీదేవి సోమనాథ్ రెడ్డి అధ్యక్షతన వైఎస్సార్ ఆసరా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతి పథకాన్ని మహిళల పేరిట ప్రారంభించారని, మహిళలు వారి కాళ్లపై నిలబడి జీవనోపాధి మెరుగుపరుచుకునేలా సీఎం వైఎస్ జగన్ చర్యలు చేపట్టారని గత టిడిపి ప్రభుత్వంలో మహిళా సంఘాలను డిఫాల్ట్ గ్రూపులు గ మార్చి ఏ గ్రేట్ బి గ్రేడ్ సంఘాలను కూడా డి గ్రేడ్ కు పడిపోయేలా చేశారని అన్నారు. జగనన్న ప్రభుత్వం ఏర్పాటయ్యాక గత నాలుగు విడతలుగా ఆసరా సొమ్మును నేరుగా మహిళల ఖాతాలకు జమ చేశారు మహిళలు కూడా పురుషులతో సమానంగా ఉపాధి అవకాశాలు సొంతంగా సృష్టించుకుని వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటున్నారని తెలిపారు. బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలపై వడ్డీ భారం తగ్గించి స్వయం ఉపాధిని పెంపొందించి అక్కచెల్లెమ్మల ఆర్థిక సాధికారత సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని డ్వాక్రా అక్క చెల్లెమ్మలు ఇబ్బందులను నాడు పాదయాత్రలో స్వయంగా గమనించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక వారికి ఆర్థిక చేయూత నిచ్చేందుకు పథకాలకు శ్రీకారం చుట్టారని అందులో భాగంగానే మండలానికి వైయస్సార్ ఆసరా పథకం కింద 764 సంఘాలకు 7.703మంది మహిళా సభ్యులకు నాలుగు కోట్ల 15,82,000 చెక్కును మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ రాధా రాణి, ఎంపీడీఓ ఏపీఎం సద్దానప్ప, జడ్పీటీసీ మంజునాథ్, సింగిల్ విండో అధ్యక్షులు ఎర్రిస్వామి, మండల మాజీ కన్వీనర్ సోమనాథ రెడ్డి, మండల కన్వీనర్ శివన్న యాదవ్ , వైస్ ఎంపీపీ ముత్యాలు, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు వెలుగు సిసిలు ఆనిమేటర్లు, వైఎస్సార్సీపీ నాయకులు తిప్పేస్వామి, ఎంఎస్ హనుమంత రాయుడు, హరినాథ్ రెడ్డి, మహాలింగ, సుధాకర్ రెడ్డి, ఖాసీం సాబ్, ప్రహ్లాద, విజయ్ కుమార్ అభిమానులు, కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్ హత్యకేసును 24 గంటల్లో ఛేదించిన అనంతపురం ఒన్ టౌన్ పోలీసులు

**ఐదుగురు అరెస్టు... మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో జరిగిన రౌడీషీటర్ హత్య కేసులో 24 గంటల్లోనే వన్ టౌన్ పోలీసులు చేదించారు. ఈ కేసులో ఐదుగురు అరెస్ట్ చేసి మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పంద్యాల ప్రసాద్, వయసు 42 సం.లు, రాణినగర్, అనంతపురం, నరేష్, వయసు 36 సం.లు, రాణి నగర్ అనంతపురం, ఎల్లప్ప, వయస్సు 41 సం., ఎల్బీ కాలనీ, బుక్కరాయ సముద్రం మండలం, ప్రతాప్, వయస్సు 25 సం.లు, రాణి నగర్, అనంతపురం, సువర్ణ, వయసు 30 సం.లు, రాణి నగర్, అనంతపురంలను అరెస్టు చేశారు. 2021 సంవత్సరంలో స్థానిక శ్రీకృష్ణదేవరాయ నగర్ లో జరిగిన ఓ హత్య కేసులో నిందితుడుగా ఉన్న సయ్యద్ జిలాన్ అలియాస్ కుక్కల జిలాన్ పై అనంతపురం ఒన్ టౌన్ పోలీసు స్టేషన్లో రౌడీ షీట్ ఓపెన్ అయింది. ప్రస్తుతం అరెస్టయిన నిందితుల్లో ప్రసాద్, నరేష్ లతో కలసి సయ్యద్ జిలాన్ అలియాస్ కుక్కల జిలాన్ బళ్లారి పనులు చేసేవాడు. ఆ సందర్భంగా తలెత్తిన బేల్దారి పనుల డబ్బుల విషయంలో ఇప్పటికీ ప్రసాద్, నరేష్ లతో గొడవ జరిగింది. ఇది భరించలేని ఎలాగైనా సదరు రౌడీషీటర్ ను చంపాలని పథకం పన్ని స్థానిక సింధూర వైన్స్ దుకాణం వద్దకు ప్రసాద్, నరేష్ లు పిలిపించుకున్నారు. ఈ ఇద్దరితో పాటు నరేష్ బావ యల్లప్ప, తమ్ముడు ప్రతాప్, చెల్లెలు సువర్ణ ల సహకారం తీసుకుని పథకం ప్రకారం ఈ ఐదుగురు కలసి సయ్యద్ జిలాన్ అలియాస్ కుక్కల జిలాన్ ను రాయితో కొట్టి చంపారు. అడ్డుపోయిన హతుడి స్నేహితుడయిన చంద్ర శేఖర్ పై కట్టెతో దాడి చేసి గాయపరిచారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు అనంతపురం డీఎస్పీ జి .ప్రసాద్ రెడ్డి పర్యవేక్షణలో... 1 టౌన్ సీఐ వి .రెడ్డెప్ప, ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బంది బృందంగా ఏర్పడి మంగళవారం ఎన్టీఆర్ మార్గ్ లో ఈ ఐదుగురు నిందితుల ను అరెస్ట్ చేసి మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. 24 గంటల్లో ఈ హత్య కేసును ఛేదించిన అనంతపురం ఒన్ టౌన్ సి.ఐ రెడ్డెప్ప, ఎస్సై వెంకటేశ్వర్లు బృందానికి జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు.



## శిశు మరణాలపై సమీక్ష

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ.బి దేవి అధ్యక్షతన గత మాసంలో జిల్లాలో జరిగిన 5 శిశుమరణాలు కు గల కారణాలు పైన సంబంధిత ఆ ప్రాంత డాక్టర్స్ మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమీక్షా సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ మాతృమరణాలు శిశుమరణాలు నివారించాలని, ముక్యంగ.శిశు మరణం కానీ జరిగినప్పుడు. మరణానికి గల కారణాలు తెలుసుకొని. మరో సారి అలాంటి కారణంతో మరణం జరగకుండా డాక్టర్స్ , సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారలు లోపు రిజిస్ట్రార్ చేసుకొని. ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు,ఏ తల్లి ప్రసవ అనంతరం అధిక రక్తస్రావంతో మరణించ కూడదని, ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని. ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల తగిన జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. అలాగే ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకు కనీసం 10 డెలివరీలు చేయాలనీ ,తెలిపారు. ఈ సమావేశంలో మదర్ అండ్ చైల్డ్ హెల్త్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ .యుగంధర్ మాట్లాడుతూ రక్త హీనత వున్నా,గుండె సంబంధిత సమస్యలు వున్నా,తక్కువ ఎత్తు ,కాన్పుకు కాన్పుకు ఎక్కవ సమయం వున్నా,తల్లి గర్భంలో ఉమ్మనీరు తక్కవ వున్నా ,బిడ్డ పెరుగుదల లేకపోయిన , హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు . ప్రతి 100 మంది గర్భిణీ స్త్రీలలో 10 నుంచి 15 మంది హైరిస్క్ గర్భవతులు ఉంటారని అట్టివారిని మనం గుర్తించాలని, ఈ సమావేశంలో ఎంపిహెచ్ ఈ ఓ లక్ష్మన్న , ఎంపి హెచ్ యస్ హేమలత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### నాయి బ్రాహ్మణులకు కమిటీ హాల్ కోసం భూమి పూజ



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలోని స్థానిక కాలేజీ సమీపంలో నాయి బ్రాహ్మణులకు కమిటీ హాల్ కోసం ఎంపీ నిధులు 10లక్షలు మంజూరయ్యాయి. ఎందుకు మంగళవారం మండల వైసీపీ నాయకులు బాల రమేష్ బాబు మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు భూమి పూజ నిర్వహించారు. నాయి బ్రాహ్మణులకు ఇంతకు ఉపయోగపడుతుందని వారు ఇందులో సమావేశాలు నిర్వహించుకోవడానికి అనుకూలంగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ అధ్యక్షులు రామేశ్వరుడు, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు. అలవకుండా అశోక్, తూటాలపల్లి సర్పంచ్ సంజీవ రాయుడు, మగ్గం రామకృష్ణ లక్ష్మీనారాయణ, రంగా, చిన్న, నాయి బ్రాహ్మణ సభ్యులు పాల్గొన్నారు.

## హౌస్ బ్రేకింగ్ కేసులో ఒకరికి 7 నెలల జైలు శిక్ష

**ఈమేరకు అనంతపురం జే ఎఫ్ సి ఎం స్పెషల్ మొబైల్ కోర్టు తీర్పు వెలువరింపు**

**దర్యాప్తు అధికారి, ఏపిపి, కోర్టు హెడ్ కానిస్టేబుల్ లను అభినందించిన జిల్లా ఎస్పీ**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఇంటి దొంగతనం కేసులో ఒకరికి 7 నెలల జైలు శిక్ష విధిస్తూ అనంతపురం జే ఎఫ్ సి ఎం స్పెషల్ మొబైల్ కోర్టు మేజిస్ట్రేట్ జె.సుజిన్ కుమార్ తీర్పు వెలువరించారు. అనంతపురం మూడవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని స్థానిక 2 వ రోడ్డులోని ఓ ఇంటిలో గత అక్టోబర్ నెలలో దొంగతనం జరిగింది. ఈ కేసులో గుజరాత్ కు చెందిన విక్కీ అనే నిందితుడిని అరెస్టు చేశారు. త్రీటౌన్ సి.ఐ ధరణీకిశోర్ దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీటు దాఖలు చేశారు. ఈకేసులో అన్ని కోణాల్లో విచారించిన మేజిస్ట్రేట్ గారు ఈరోజు నిందితుడు విక్కికి 7 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. దర్యాప్తు అధికారిసి.ఐ ధరణీ కిశోర్, ఏపిపి హేమలత, కోర్టు హెడ్ కానిస్టేబుల్ సాలప్పను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభినందించారు.

# నేను మాట్లాడేటప్పుడు మైక్ కట్ చేయడం ఏమిటి?

**మెట్టు జిందాబాద్ అని అరవడం ఏమిటి?**

**కనేకల్‌కు వస్తే తరిమి కొడతామని పోస్ట్ పెట్టారు : రాయదుర్గం ఎమ్మెల్యే కాపు**



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రం ఆర్టీసీ బస్టాండ్ లో నాలుగో విడత ఆసరా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వివిధ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మాట్లాడేటప్పుడు మెట్టు గోవిందరెడ్డి జై జిందాబాద్ జిందాబాద్ మీటింగ్ గోవింద్ రెడ్డి అంటూ నినాదాలు చేయడంతో ఒక్కసారిగా కాపు రామచంద్రారెడ్డి అవ్వక్కయ్యారు. నేను మాట్లాడేటప్పుడు మెట్టు గోవింద్ రెడ్డి జిందాబాద్ అని జేజేలు కొట్టడం ఏమిటని కాపు ప్రశ్నించారు. నేను కావాలనుకుంటే వంద మందితో జిందాబాద్ లు కొట్టించుకోగలను. తర్వాత జరగబోయే మీటింగ్లో నేనేమిటో చూపిస్తానన్నారు. నేను మాట్లాడేటప్పుడు కరెంటు కట్ చేయడం ఏమిటని తీవ్ర అసంతృప్తి వ్యక్తపరిచారు. సోషల్ మీడియాలో కాపు రామచంద్రారెడ్డి కనేకలకు వస్తే తరిమికొడతామని పోస్ట్ పెట్టారని అన్ని పనులున్నా మాను కొని నేను కనేకల్ వచ్చాను అని కాపు అన్నారు.ఈ సందర్భంగా విలేకరులతో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసిన ఐదేళ్ల తర్వాత కూడా మనం ఏమి చేసాము అని గుర్తుండేలా నేను ఈ నియోజకవర్గానికి చేశాను అన్నారు. రూ.46కోట్లతో బ్రిడ్జి మంజూరు చేసాము టెండర్ కూడా అయిపోయింది అన్నారు. అలాగే ఆరు కోట్లతో మాల్యం కనేకల్ కాజ్వే మంజూరు చేయించాను అన్నారు. ఎర్రగుంట బెనకల్లు నాలుగు కోట్లతో రోడ్డు. ఎర్రగుంట జక్కల వాడికి రోడ్డు, గేదెర అంపాపురం ఇలా రాయదుర్గం నియోజవర్గంలో కనేకల్ మండలంలో వేలకోట్లతో రోడ్లు వేయించామని అన్నారు. సోషల్ మీడియాలో కాపు రామచంద్ర రెడ్డి కనేకల్ కు వస్తే తరిమి తరిమి కొడతామని పెట్టారు. పోస్ట్ పెట్టారు అందుకే నేను ఈ సమావేశానికి వచ్చాను అన్నారు. దీనిపై జిల్లా ఎస్పీ కూడా ఫిర్యాదు చేసాను అన్నారు. కాపు రామచంద్ర రెడ్డి పేరు మీద ఉన్న గ్రూపు, కాపు ప్రవీణ్ రెడ్డి పేరు మీద ఉన్న గ్రూపు కూడా, మెట్టు అన్నచెరలే నడుపుతున్నారు అన్నారు. ఈ గ్రూపు నుండి నన్ను రిమూవ్ చేయడం జరిగిందన్నారు. ఈరోజు కాకపోతే రేపు నా అవసరం పడొచ్చు అందరమూ ఒక కుటుంబము అని గుర్తు పెట్టుకోవాలన్నారు.

## “ నిజం గెలవాలి”లో పాల్గొన్న నారా భువనేశ్వరి

### మృతుని కుటుంబానికి పరామర్శ



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఇనగలూరు పంచాయతీ పరిధిలోని గాజు కుంటపల్లి గ్రామంలో మంగళవారం తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి 'నిజం గెలవాలి'.. కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్ర బాబు నాయుడుని అక్రమంగా కేసులు బనాయించి, అరెస్టు చేసి జైలుకు పంపిన నేపథ్యంలో చంద్ర బాబు అక్రమ అరెస్టు కు అన్యాయమని గాజుకుంటపల్లి గ్రామంలో మేకల రామచంద్ర భావోద్వేగంతో మృతి చెందారు. చంద్రబాబు పట్ల మృతి చెందిన కుటుంబాలను ఆయన భార్య నిజం గెలవాలి.. చంద్రబాబు నిర్దోషిగా బయటికి రావాలని కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగానే మృతుని కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన వంతు సాయంగా రూ.3 లక్షల చెక్కును అందజేశారు. తెలుగు దేశం పార్టీ, నాయకు లకు, కార్యకర్తలకు, ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆమె మనోధైర్యం కల్పిం చారు. నారా భువనే శ్వరి గ్రామానికి చేరు కోవడంతో ఈ ప్రాంతం లోని తెదేప నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చి ఆమెకు, ఘన స్వాగ తం పలికారు. ఈమె వెంట పుట్టపర్తి నియో జకవర్గ ఇంచార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ మంత్రి పరిటా లసునీత, జిల్లా అధ్య క్షులు బి.కె, పార్థసారథి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మండల కన్వీనర్ జయచంద్ర, పిట్ట ఓబుల్ రెడ్డి, పీట్ల సుధాకర, అంజన్ రెడ్డి, రాజారెడ్డి, రామ నాయుడు, సూరి, చంద్ర, చవటకృష్ణయ్య, తోపాటు నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో హరీష్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**కదిరి, మేజర్ న్యూస్ :** హైదరాబాదులోని ఎల్బీనగర్ సరూర్ స్టేడియంలో ఆది, సోమవారంలలో నిర్వ హించిన అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కదిరి హరీష్ స్కూల్ విద్యార్థులు పాల్గొని విజయభేరీ మోగించారు. వినయ్, వేమంత్, మనోజ్ కుమార్, ఖాద్రి హితేష్ రెడ్డి, అసద్, గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే అస్లాం, సమీర్, కార్తీక్, సాయి గణేష్, వంశీ కృష్ణ యాదవ్ సిల్వర్ మెడల్ సాధించారు. నాగచైతన్య బ్రౌడ్జ్ మెడల్ సాధించాడు. అమ్మాయిల కట్టాస్ విభాగంలో శాలిని గోల్డ్ మెడల్ సాధించగా, నాగ గీతిక సిల్వర్ మెడల్ సాధించింది. కరస్పాండెంట్ కిరణ్ చేతుల మీదుగా ధ్రువీ కరణ పత్రాన్ని మెడల్స్ ని అందజేశారు. కిరణ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యా ర్థులు మొబైల్స్ కి టీవీలకి అలవాటు పడి వాళ్ళ బంగారు భవి ష్యత్తును చెడు కొట్టు కుంటున్నారని, అటు వంటి విద్యార్థులకు క్రీడల్లో ముందుం డాలని తెలిపారు. అలాగే హరీష్ స్కూల్ విద్యార్థులు చదువుతోపాటు అం తర్జాతీయ స్థాయిలో కదిరికి పేరు తీసుకొ చ్చారు. శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ అక్బర్ అలీని విద్యార్థులను కరస్పాండెంట్ కిరణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే ఇన్స్పెక్టర్ రియాజ్, పిటి ఖాదర్ భాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం : ఎమ్మెల్యే కేతిరెడ్డి

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని అన్ని వర్గాల మహిళ సాధి కారత, స్వయం సమృ ద్ధి కోసం వైకాపా ప్రభు త్వం ప్రాధాన్యత ఇస్తోందని, అన్ని రంగాలతో పాటు రాజకీయ రంగంలోనూ వారికి ప్రాధాన్యత కల్పిస్తోందని అందులో భాగంగానే రానున్న పార్లమెంట్ ఎన్నికలలో హిందూపురం పార్లమెంట్ చరిత్రలోనే ప్రథమంగా మహిళా అభ్యర్థిగా శాంతమ్మను ఎన్నికల బరిలో నిల పడం జరిగిందని ధర్మవరం శాసనస భ్యులు కేతిరెడ్డి వెంక ట్రామిరెడ్డి మంగళ వారం మండల పరిధి లోని దొరికిన పంచాయతీలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పేర్కొన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నిక లలో వైకాపా అభ్యర్థిగా బరిలో దిగుతున్న శాంతమ్మను ఈ సంద ర్భంగా ప్రజలకు పరిచ యం చేశారు. అనం తరం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు, రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, వైకాపా పార్టీకి, హిం దూపురం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శాంతమ్మకు, ధర్మవరం శాసనస భ్యుగా ఎన్నికల నిలుస్తున్న తనకు రానున్న ఎన్నికలలో ప్రజలు అండగా నిలవాలని కోరారు. అనంతరం దొరికిందు సచివాలయ పరిధిలో సుమారు కోటి రూపా యలు ఏమిటో నిర్మిం చిన రైతు భరోసా, గ్రామ సచివాలయం, మినీ ఆరోగ్య కేంద్రాలను ప్రారం భించారు. ఈ కార్య క్రమంలో జడ్పీటిసి తిరుమల సేవే నాయక్, మండల కన్వీనర్ సివి నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు ఇందుకూరు నారా యణరెడ్డి, వైస్ ఎంపీపీ వరలక్ష్మీ వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్ రాణి, చంద్ర, గ్రామ సచివాలయాల కార్యదర్శులు భాస్కర్, రంజిత్ రెడ్డి, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు వైకాపా కార్యకర్తలు, నాయ కులు పాల్గొన్నారు.



### ఇచ్చిన హామీలను

# నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌దే..

### - చంద్రబాబు మాటలు నమ్మి మోసపోకండి

### - ఎమ్మెల్యే దుద్దుకుంట

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** 2019 కి ముందురాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేపట్టారు. ఆ పాద యాత్రలో డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన మాట ప్రకారం తాను అధికారంలోకి వస్తే 2019 ఏప్రిల్ నెల 19 వ తేదీకి ముందు మీ రు పొందిన రుణాలను మాఫీ చేస్తానని చెప్పి.. మాట ప్రకారం ముఖ్య మంత్రి అధికారం చేపట్టాక నాలుగు విడతల్లో వైయస్సార్ ఆసరా పేరిట 4 విడతల్లో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళా రుణాలు మాఫీ చేశారని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు గుర్తు చేశారు. మంగళవారం స్థానిక వశిష్ట స్కూల్ ముందు ఆవరణంలో ఒడిసి, అమడగూరు, నల్ల మాడ మండలాలకు చెందిన డ్వాక్రా మహి ళలకు సంబంధించి నాలుగో విడత లో రూ.12కోట్ల 56 లక్షలు ను ఎమ్మెల్యే చేతుల మీదుగా స్వయం సహా యక సంఘ సభ్యులకు చేక్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసి న సమావేశంలో మాట్లాడుతూ ఇచ్చిన మాట నెరవేర్చి ప్రజలకు అభివృద్ధి పొలాలు అందించే ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కావాలా? అలాగే ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా మోసం చేసే చంద్రబాబు నాయుడు కావాలా? అని ఆలో చన చేసి 2024లో ఓటు వేయాలని ఎమ్మె ల్యే గుర్తు చేశారు. అన్ని వర్గాల వారికి సమానంగా సంక్షేమ పథకాలు అందించడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్య మని ఆయనను ఆశీ ర్వదించాలని కోరారు. అధికారం కోసం చంద్రబాబు నాయుడు ఎన్ని అబద్ధాలు అయినా చెప్తాడని, ఆయన మాటలు నమ్మి మోసపోకండి అని ఆయన మహిళలకు చైతన్యం కలిగించారు. అదే విధంగా ఈ రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేసి, నాడు, నేడు ద్వారా విద్యార్థులకు, ట్యాబులిచ్చి, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తూ, అన్ని రకాల మౌలిక సదుపాయాలను తమ ప్రభుత్వం కల్పించిందని ఆయన తెలిపారు. కాబట్టి 2024లో మరొకమారు మీరందరూ జగన్మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు.



అంతకు ముందు ఎమ్మెల్యే, అధికారులు మహిళలు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మహిళా సంఘాలకు సంబం ధించిన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీ నర్ రాజు నాయుడు, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటిసి దామోదర్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను షామీర్ భాష, స్థానిక సర్పంచ్ గోవిందు, ఇతర సర్పం చులు, ఎంపీటీసీలు, అమడగూరు, ఒడిసి, నల్లమాడ మండలా లకు చెందిన నాయ కులు, కార్యకర్తలు, మహిళా సంఘం సభ్యులు, తెలుగు సిబ్బంది, స్థానిక నాయ కులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నారా భువనేశ్వరి



**పుట్టపర్తి రూరల్,మేజర్ న్యూస్:** “నిజం గెలవాలి” కార్యక్రమంలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి మండలం నిడిమామిడి పంచాయతీలోని గాజుల పల్లి గ్రామంలో మునిమడుగు బాబయ్య కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన సందర్భంలో భావోద్వేగాలకు లోనైన టిడిపి శ్రేణులు మృత్యువాత పడ్డారు. ఈ నేపథ్యంలో ఆ కుటుంబాలను పరామర్శించేందుకు నారా భువనే శ్వరి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 3 లక్షల రూపా యల చెక్కు అందజేశారు. అదేవిధంగా కుటుంబాలను ఓదార్చి, ధైర్యం చెప్తూ వారికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నారా భువనేశ్వరి ఆయా గ్రామాల్లో ప్రజలను మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ వెళ్లారు.

## సాయిజ్ఞాన్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని మూడవ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు సీ.కరుణాకర్ బాబు, ఎంపీ శ్రీనివాసు, ప్రధానోపాధ్యాయులు జి లావణ్య రామ్ , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు పరీక్షల సమయం దగ్గర పడుతుందని బాగా చదువుకొని పరీక్షలు రాసి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని చూసించారు. విద్యార్థులకు అమ్మ ఒడి మొదటి బడి అయితే, మనకు రెండవది బడి అన్నారు. బడిలో పాటలతో పాటు మంచి అలవాట్లు, క్రమశిక్షణ నేర్చుకుంటామని తెలిపారు. విద్యార్థులు మంచి కోసమే ఉపాధ్యాయులు దండించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి స్వీట్లు పంచిపెట్టారు. విద్యార్థులు తల్లిదండ్రులు కూడా పాఠశాలలో మంచి విద్యతో పాటు పెద్దల పట్ల ఎలా నడుచుకోవాలని నేర్పించడం పై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## అక్రిడిటేషన్ కలిగిన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం మంజూరు చేయండి

### - జిల్లా కలెక్టర్‌ను ఆదేశించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో పని చేస్తు న్న అక్రిడిటేషన్ కలిగిన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం మంజూరు చేయా లని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని సీనియర్ పాత్రికేయులు ఆర్ అండ్ బి అతిది గృహంలో మంగళవారం కలిశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలకు కొన్ని నిబంధనల వల్ల అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు వచ్చే అవకాశం లేదని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు దీనిపై స్పందించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రిడిటేషన్ కలిగిన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇంటి స్థలాన్ని కేటాయించాలని ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు సూచించారు. నిబంధనలు లేకుండా దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇంటి స్థలాన్ని మంజూరు చేయాలని ఆదేశించారు. మంత్రిని కలిసిన వారిలో సీనియర్ జర్నలిస్టులు సాక్షి శివారెడ్డి,ఎన్టీవీ శ్రీనివాసులు,టీవీ 9 నరేష్ ,వార్త వెంకటరెడ్డి,వై ఎస్ ఆర్ టీవీ సాయినాథ్ రెడ్డి,కెమెరామెన్ లు సుదర్శన్ రెడ్డి,మురళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కుటుంబానికి అండగా ఉంటాం

**తనకల్లు, మేజర్ న్యూస్ :**టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుని రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపులో భాగంగా అరెస్టు చేయడాన్ని జీర్ణించుకోలేక తనకల్లు మండలం కొత్తకోట గ్రామానికి చెందిన బుడం సాబ్ మృతి చెందారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనం తరం మృతుడి కుటుం బ సభ్యులకు చెక్కును అంద జేశారు. కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్ర సాద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# మహిళలకు పెద్ద పీట వేసిన సీఎం జగనన్న





**- వైఎస్సార్ ఆసరా నాలుగో విడతను ప్రారంభించిన మంత్రి ఉషాశ్రీచరణ్**

**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండల కేంద్రంలో రొద్దకాంబ దేవాలయం వద్ద నిర్వహించిన వైఎస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమంను రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వి ఉషాశ్రీచరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మహిళలను కేవలం ఓటు బ్యాంకుగా టీడీపీ చంద్రబాబు నాయుడు వాడుకొన్నాడు తప్ప మహిళా అభివృద్ధి, సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు చేసిందేమి లేదు అని తెలియజేశారు. మన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట తప్పకుండా మహిళా అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన అందిస్తూ అన్నింటా మహిళలకు పెద్ద పీట వేసిన ఘనత మన సీఎం జగనన్నదేనన్నారు. ఇలాంటి మహిళా పక్షపాతి అయిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మహిళలందరూ సపోర్ట్ చేస్తూ మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుందాం అని తెలియజేశారు. అనంతరం స్వయం సహాయక సంఘాల అక్కచెల్లెమ్మలకు మెగా చెక్కును అందజేసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి థ్యాంక్యూ సిఎం సార్ అంటూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మ అక్కులప్ప, ఎంపీపీ చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ హరిత, సర్పంచు రూప బి నారాయణ రెడ్డి, సి నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కలిపి శ్రీనివాసులు, జెట్టి మారుతి రెడ్డి, జెట్టి అంజన రెడ్డి, రాజారెడ్డి, రాజగోపాల్, రెడ్డి, కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, సర్పంచులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల అక్కచెల్లెమ్మలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఓటర్లకు అనుకూలంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయండి

**- జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రూరల్ పరిధిలో ఓటర్లకు పోలింగ్ కేంద్రాలు అనుకూలంగా ఉండే విధంగా తగిన ఏర్పాట్లను వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం కలెక్టర్ ఆకస్మికంగా మండల పరిధిలోని నిమ్మలకుంట సీసీ కొత్తకోటలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలలో ర్యాంపులు ఉన్నాయా, లేదా, తగిన ఫర్నిచర్ ఉందా, విద్యుత్తు, త్రాగునీరు వ్యవస్థకు అవకాశం ఉందా, లేదా అన్న విషయాలను తహశీల్దార్ రమేష్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో తగిన ఏర్పాట్లు తొందరలోనే చేయాలని తెలిపారు. ఓటరు ఉన్న ప్రతి ఒక్కరికి పోలింగ్ కేంద్రాలు అనుకూలంగా ఉండాలని, దూరం ఉండరాదని వారు ఆదేశించారు. వికలాంగులకు, వృద్ధులకు తప్పనిసరిగా రాంపులు ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎక్కడ ఎటువంటి పొరపాట్లకు తావు ఇవ్వరాదని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు యోగేశ్వర్ రెడ్డి, భాస్కర్, విష్ణువర్ధన్, వీఆర్ఏలు, తహశీల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తకు పరామర్శ



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం కేంద్రంలోని టిడిపి కార్యకర్త బీకే శ్రీనివాసులు గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుం టున్నాడు .మండలంలోని టిడిపి నాయకులు మంగళవారం ఆయన ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గుర్రం శ్రీనివాసులు, నరా వెంకటెశ్, కొనంకి గోపాల్, నారాయణ వె ళ్లి పరామర్శించడం జరిగింది.

## ఉచిత సంతాన సాఫల్య పరీక్షా శిబిరం

**- స్పందన ఆసుపత్రి అధినేత డా బషీర్, డా సోనియా**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సాయి నగర్ (బాబా గుడి దగ్గర) బుధవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంట వరకు ఉచిత సంతాన సాఫల్య పరీక్షా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు స్పందన ఆసుపత్రి అధినేత డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియాలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మీ ఆశలను శాస్త్ర విజ్ఞానం అనుభవం నైపుణ్యముతో సఫలీకృతం చేయడమే మా లక్ష్యము అని తెలిపారు. డాక్టర్ ప్రియాంక రెడ్డి కాన్సిలెంట్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ వైద్య చికిత్సలను అందిస్తూ తగిన మార్గాలను, సలహాలు, సూచనలు కూడా తెలుపుతారని తెలిపారు. ఇప్పటికే ఈ శిబిరాల్లో పాల్గొన్న దంపతులకు మంచి ఫలితాలు కూడా రావడం జరిగిందని తెలిపారు. కావున ఈ శిబిరమును సంతానం లేని వారు సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలిపారు.

## పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యం

**- మెడికల్ ఆఫీసర్ పుష్పలత**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యము అని మెడికల్ ఆఫీసర్ పుష్పలత తెలిపారు. ఈ సందర్భంగా దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బడన్నపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని-2 వారు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ శిబిరంలో 396 మందికి ప్రత్యేక వైద్య నిపుణులు నివేదిత, వెంకటేశ్వర్లచే రోగులకు వైద్య చికిత్సలను అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో నబి పంచాయితీ కార్యదర్శి నిర్మల, సర్పంచు, ఆప్తాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప, సిహెచ్ఓ కళావతి, హెల్త్ సూపర్వైజర్లు రాజశేఖర్ రెడ్డి, ఎంఎల్ హెచ్పి లు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అర్హులందరికీ కంటి ఆపరేషన్ చేయడమే లక్ష్యం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 11వ తేదీన ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో ఆపరేషన్కు ఎంపికైన 65 మందిని మంగళవారం బెంగళూరు శంకర హాస్పిటల్ కు ఉచిత బస్సు ద్వారా పంపడం జరిగిందని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహా, కార్యదర్శి నాగభూషణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆపరేషన్ అనంతరం తిరిగి ఉచితంగా బస్సుల్లో తీసుకొని రావడం జరుగుతుందని ఆపరేషన్ పూర్తి చేసుకున్న వారికి కూడా ఉచితంగా అద్దాలను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బోనాల శివయ్య, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ పార్థివదేహానికి నివాళులర్పించిన మంత్రి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల కేంద్రంలోని గోరంట్ల నాల్గవ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న వాలంటీర్ నస్రీనా అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేవి ఉషాశ్రీచరణ్ వాలంటీర్ నస్రీనా స్వగ్రామంకు వెళ్లి వారి మృతి పట్ల సంతాపం తెలుపుతూ భౌతిక దేహానికి నివాళులు అర్పించారు. అధైర్యపడవద్దు మీకు అండగా నేనున్నా అంటూ వారి కుటుంబసభ్యులను ఓదార్చి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## 'సిద్ధం' సభకు భారీగా తరలిరండి

**- 'సిద్ధం' పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి ఉషాశ్రీచరణ్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఈ నెల 18వ తేది అనంతపురం జిల్లా కేంద్రం సమీపంలోని రాప్తాడులో మన ఇండియన్ పొలిటికల్ సూపర్ స్టార్ జననేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరగబోయే "సిద్ధం" సభకు అనంతపురం జిల్లా మరియు శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా వున్న అన్ని గ్రామాల నుండి వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలి వచ్చి సిద్ధం సభను విజయవంతం చేయాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేవి ఉషాశ్రీచరణ్ పిలుపునిస్తూ మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండల కేంద్రంలో సిద్ధం సభకు సంబంధించిన పోస్టర్ ను స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.

## పేదల జీవితాల్లో వెలుగులు రావాలంటే టిడిపితోనే సాధ్యం



**ధర్మవరం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే పేదల జీవితాల్లో వెలుగులు ఉంటాయని జెడ్పీ మాజీ చైర్మన్ చిగిచేర్ల ఓబిరెడ్డి పేర్కొన్నారు. బాబుష్యూరిటీ భవిష్యత్తుకుగ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ మండల ప్రచార కమిటి ఆధ్వర్యంలో మంగళ వారం నేలకోట నేలకోట తండా బిల్వంపల్లి గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించి మేనిఫెస్టోలోని ఆరు ముఖ్యమైన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైసీపీ నాలుగున్నర ఏళ్లపాలనలో దౌర్జన్యాలు, అరాచకాలు, కబ్జాలు, అక్రమ కేసులతో రాష్ట్ర అతలాకుతలమైందన్నారు. అభివృద్ధి మాత్రం మచ్చుకైన కనిపించలేదన్నారు. ము ఖ్యంగా వ్యవసాయ వ్యవస్థ నిర్వీర్యమైందన్నారు. టీడీపీ హయాంలో రైతులకు అనేక పథకాలు అందజేయడం జరిగిందన్నారు. తిరిగి టీడీపీ అధికారంలోకి వస్తేనే చేనేత, రైతుతోపాటు అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు, మండల కన్వీనర్ పోతుకుంట లక్ష్మన్న, మాజీ కన్వీనర్ గొట్లూరు శ్రీనివాసులు,మండల ఉపాధ్యక్షులు చిగిచెర్ల రాఘవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి భీమినేని విజయసారథి చౌదరి, టీడీపీనాయకులు జంగం నరసింహులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు దుస్తుల దుకాణం దగ్ధం

**-భారీగా ఆస్తి నష్టం**



**బత్తలపల్లి, మేజర్ న్యూస్ :** ప్రమాదవశాస్తూ దుస్తుల దుకాణం దగ్ధమై భారీగా నష్టం వాటిలినట్లు బాధితుడు వాపోయారు. బాధితుడు కథనం మేరకు ధర్మవరం పట్టణానికి చెందిన బి రామకృష్ణ బత్తలపల్లిలోని ధర్మవరం రోడ్డుకు మహాదేవ సిల్క్ హౌస్ ఏర్పాటు చేసి పట్టు చీరలు, యువతులకు చెందిన డ్రస్సులు, మగవారికి చెందిన దుస్తులు వ్యాపారం చేసుకుంటూ జీవనం పొందుతున్నాడు. సోమవారం సాయంకాలం దుకాణంలో పూజ చేసి అనంతరం ఇంటికి వెళ్ళాడు. దీపాలు వెలుగుతూ పక్కనే ఉన్న పూలుకు నిప్పు అంటుకొని దుకాణం అంతా వ్యాపించింది. మంగళవారం ఉదయం పక్కన దుకాణాదారుడు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో వెంటనే వచ్చి చూడగా అప్పటికే పొగ నిండుకొని మంటలు వ్యాపిస్తుండడంతో ధర్మవరం ఫైర్ ఇంజన్ ఆఫీస్ కు ఫోన్ చేయగా వాహనం వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చింది. దుకాణంలోని పట్టు చీరలు, డ్రస్సులు, మగవారి దుస్తులు పూర్తిగా నష్టపోయినట్లు బాధితుడు వాపోయాడు. పూర్తిగా నష్టపోయిన బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ సీఎం జగనన్న ధ్యేయం



రొళ్ల, మేజర్ న్యూస్ : రాష్ట్రాన్ని ఆరోగ్యంధ్రప్రదేశ్ గా నిర్మించాలన్నదే సీఎం జగన్ ప్రభుత్వ ద్యేయమని ఎంపీడీఓ ప్రసాద్ పేర్కొన్నారు.మంగళవారం దొడ్డేరి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం నిర్వహించారు.ప్రతి కుటుంబాన్ని ఆరోగ్యాంగా ఉంచడానికి ఈ కార్యక్రమం అమలు చేసినట్లు సర్పంచ్ వివరించారు .ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికహార మాసోత్సవంలో భాగంగా ప్రోటీన్స్, విటమిన్స్ కలిగిన ఆహార పదార్థాలు, మొలకలు తదితర వాటిని స్టాల్స్ గా ఉంచి ఆరోగ్య సూత్రాలపై వివరించారు. ఉచిత కంటి శిబిరంలో వంద మందికి పైగా పరిశీలన చేసి కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వైద్యులు సౌందర్య, అమరేష్ గౌడ్, ఆర్థోపేదిక్ స్పెషలిస్ట్ కవిత, ఐ స్పెషలిస్ట్ అనిల్ తదితరులు వివిధ రోగాలకు పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు చేసి మందులు అందించారు. ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంచాయతీ, రెవిన్యూ కార్యదర్శులు, ఆరోగ్య, వైద్య సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు తరలిరండి.

రొళ్ల, మేజర్ న్యూస్ : మడకశిర పట్టణమునందు గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని తాండాల ప్రజలు గురువారం ఉదయం 10 గంటలకు మడకశిర కు చేరుకోవాలన్నారు. మంగళవారం ఇందుకు సంబంధించిన పోస్టర్లను రొళ్ల లో ఆవిష్కరణ చేశారు. మడకశిర లో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.ఈ సందర్భంగా మడకశిరలో పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి శ్రీ మెట్టు బండ ఆంజనేయస్వామి ఆలయం వద్ద భోజన వసతి ఏర్పాటు చేశామన్నారు. కావున మండలంలోని గిరిజన తండా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సింగల్ విండో ప్రెసిడెంట్ మోతి రామ్ నాయక్, టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షుడు హనుమంత నాయక్, మండల బిజెపి కన్వీనర్ బద్రీనాథ్, హరిప్రసాద్ నాయక్,నాగరాజు నాయక్, రామా నాయక్, నాగేష్ నాయక్, భజినీ నాయక్ తదితరులు పిలుపునిచ్చారు.

## వైసిపి నాయకుల ఆత్మీయ పలకరింపు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని కమ్మ పుట్టపల్లి, దీన్నిమీద పల్లి, ఆసంవారిపల్లి, గౌకనపల్లి, జవకల గ్రామాలలో మంగళ వారం వైసిపి సమన్వ యకర్త మక్బు ల్, సిఇసి సభ్యులు పూల శ్రీనివాసులు రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, బాలక్రిష్ణ నాయుడు, కొత్త రంగారెడ్డి తదితరులు గ్రామాల ప్రజలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు షామీర్ భాషా, బాబ్జా న్, మగ్గం రామాంజి, భాస్కర, అస్లాం బుల్లెట్ బావ, వెంకటేష్ పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరిని కలసిన కొత్తపల్లి జయప్రకాష్



సత్య సాయి జిల్లా పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గం లో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుతో మృతి చెందిన వారి కుటుం బాలను పరామర్శించేందుకు విచ్చేసిన నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరిని సత్య సాయి విమానా శ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ సత్య సాయి బాబా వారి చిత్రపటాన్ని బహుకరించిన మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి ఐటీడీపీ అధ్యక్షుడుకొత్తపల్లి జయప్రకాష్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు భరోసా..

### సర్పంచ్ సరస్వతి వెంకటస్వామి



అగళి మేజర్ న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు గొప్ప వరం లాంటిదని స్థానిక సర్పంచ్ సరస్వతి వెంకటస్వామి పేర్కొన్నారు. మండల పరిధిలోని నరసంబూది గ్రామపంచాయతీలో మంగళవారం రెండవ విడత జగనన్న సురక్ష శిబిరాన్ని స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, మాట్లాడుతూ ముందుగానే జబ్బులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. డాక్టర్లు దాదాపు 200 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలు పోషక పదార్థాల స్టాళ్లు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సరస్వతి వెంకటస్వామి, ఎంపిటిసి మంజుల సతీష్ గౌడ్, ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రెహమాన్ సాబ్, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్ వెంకటేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.లీలావతి, అంగన్వాడి కార్యకర్తలు గృహ సారథులు ఆరోగ్యశాఖ సిబ్బంది పిహెచ్ ఎన్ లక్ష్మీదేవి సూపర్వైజర్లు నరసారెడ్డి, జయమ్మ,ల్యాబ్ టెక్నీషియన్ భూషణ్ నాయక్,హెల్త్ అసిస్టెంట్‌లు సుబ్బయ్య, ,గంగిరెడ్డి, ఏఎన్ఎం జ్యోతి,ఎమ్మెల్ హెచ్పి లు, ఆశావర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాల అనుమతులకు దరఖాస్తు చేసుకోండి

### – నగర పంచాయతీ కమిషనర్ రంగస్వామి

మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర నగర పంచాయతీ పరిధిలో ఇళ్ల నిర్మాణాలు, వ్యాపార సమూదాయ భవాల నిర్మాణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని మంగళవారం కమిషనర్ రంగస్వామి పిలుపునిచ్చారు. కాగా మడకశిర నగర పంచాయతీలో ఇళ్ళ, వ్యాపార సముదాయ నిర్మాణాల కోసం ఇప్పటి వరకు అనుమతులు పొందాలంటే లక్షలాది రూపాయలు అనధికారికంగా పాలకవర్గానికి చెందిన ఓ కీలక నేతకు, నగర పంచాయతీ పాలకుల నేతకు అప్పనంగా అప్పజెప్పితే తప్ప అనుమతులుఇవ్వని దుస్థితి నెలకొని వుండేది. తద్వారా ప్రజలు ఇళ్ళ, ఇతరత్ర నిర్మాణాలకు మొఖం చాటేసి అద్దె భవనాల్లోనే కాలం గడుపుతూనే వచ్చిన దుర్భర దుస్థితి ఉంటుండేది. ఈ నేపథ్యంలో ఇటీవల మంత్రి పెద్దారెడ్డి రామచంద్రా రెడ్డి మడకశిర ప్రాంతంలో పర్యటించిన సందర్భంగా ఆయన దృష్టికి సమన్వయకర్త ఈరలకప్ప తీసుకొచ్చారు.ఇది ఎలా ఉండగా ఇటీవల కాలంలో సమన్వయకర్తగా ఈర లక్కప్ప బాధ్యతలు తీసుకున్నప్పుడు పలువురు పట్టణవాసులు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ఈ నేపథ్యంలో ఈపరిస్థితిని చక్కదిద్దాలంటూ ఈర లక్కప్పకు మంత్రి ఆదేశించడంతో ఇతను వెళ్లి కమిషనర్ రంగస్వామితో కలిసి మంత్రి ఆదేశాల మేరకు



ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన అనుమతులను ఇవ్వాలని సూచించారు. ఈనేపథ్యంలోనే కమిషనర్ రంగస్వామి నిర్మాణాలకు సంబంధించి అనుమతు లకోసం దరఖాస్తు చేసుకోవా లనీ పత్రికాముఖంగా పేర్కొన్నారు.నిబంధనల మేరకే వినియోగదారులు రుసుములు చెల్లించి అనుమతులు పొందాలి తప్ప మధ్యవర్తులను ఎటువంటి పరిస్థితుల్లోని నమ్మి మోసపోకుండా జాగ్రత్త వహించి దరహాస్తు చేసుకుంటే గడువులోపు అనుమతులు ఇస్తామని అయన తెలిపారు. ఒక వేళ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే మున్సిపల్ చట్టం 1965 ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన సుతి మెత్తగా హెచ్చరించారు.ఏది ఏమైనా నగర పంచాయితి అధికారు లు ఇళ్ళ , సముదాయ గదుల నిర్మాణాల కొరకు దరకాస్తులు ఆహ్వానించడం పట్టణ ప్రజలకు ఎంతగానో ఊరట ఇస్తోంది.

## చిత్రలేఖనంలో ప్రథమ బహుమతి సాధించిన కిరణ్‌కుమార్



శింగనమల మేజర్ న్యూస్ : అనంతపురం ఆర్ట్స్ కళాశాల మైదానం లో జరిగిన నాలుగో సంవత్స రం అనంత బాలోత్స వం కార్యక్రమానికి అనం తపురం జిల్లా నలు మూల ల నుండి స్కూల్ విద్యార్థులు వేల సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అనంత బాలోత్సవం కార్యక్రమంలో శింగనమల మండలం శోదన పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో తొమ్మిదవ తరగతి చదువుతున్న పేట కిరణ్ కు మార్అనే విద్యార్థి చిత్రలేఖనం డ్రాయింగ్ గీయడంలో మొదటి బహుమతిసాధించాడు, కిరణ్ కుమార్ నిరుపేద కుటుంబంలో పుట్టి చిత్రలేఖనం గీయడంలో ప్రతిభను కనపరుస్తూ ఎంత కష్టమైనా బొమ్మలు గీయడంలో సునాయాసంగా గీస్తూ కష్టపడి చదువుతూ తన స్కూలుకు మంచి పేరు తీసుకురావడం సంతోషకరదగ్గ విషయమని ఉపాధ్యాయులు అభినందించారు.

## సూపర్ సిక్స్ హామీలపై ప్రజలకు అవగాహన

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను టీడీపీ నాయకులు ప్రజలకు అవగాహన కల్పిం చారు. సానే వారి పల్లి పంచాయతీలోని ఎన్ఎస్పీ కొట్టాల మల్లమ్మ కొట్టాల సానివారిపల్లి గ్రామాలలో టిడిపి మండల కన్వీనర్ కరణం ప్రభాకర్ నా యుడు ఆధ్వ ర్యంలో నాయకులు హామీలపై వివరించారు. టిడిపి ప్రభుత్వం రాగానే చదువుకొని ప్రతి విద్యార్థికి ?15,000 వారి తల్లి కథల్లో చెమ చేయడం జరుగు తుందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 1500, బస్సులలో మహిళల కు ఉచితంగా ప్రయాణం, నిరుద్యోగ భృతి, రైతులకు ప్రతి సంవత్సరం 20000 జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో టిడిపికి మద్దతుగా నిలిచి ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ను గెలిపించా లని కోరారు. కార్యక్ర మంలో పలు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## 'నిజం గెలవాలి' యాత్రకు అడుగడుగునా నీరాజనం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : నిజం గెలవాలి యాత్ర లో భాగంగా తెదేపా జాతీయ అధ్యక్షు డు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కొక్కం టి గ్రామానికి వెళ్తుండగా.. నల్ల చెరువు మండల కేంద్రములోని బస్టాండ్ కూడలిలో కన్వీనర్ రాజశేఖర్, మండల పరిధిలోని సంజీవు పల్లీ వద్ద సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడు ఆధ్వ ర్యంలో హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణి నీ చూడగానే పార్టీ శ్రేణులు ఆనం దంతో పులకరిం చారు. విక్టరీ గుర్తు చూపుతు ముందుకు సాగారు. మాజీ ఎంపీపీ మాబు సాబ్, సింగల్ విండో మాజీ అధ్యక్షుడు అంజినప్ప, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ అశ్వర్థ నాయుడు, సర్పంచ్ నాగరాజు. దేవేంద్ర గౌడ్, కిరణ్, నాగరాజు, సతీష్.బావాజీ, గుత్తా ప్రసాద్, వాసు,విరా, బాల, తదితరులు పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైసిపి ఎంపీ అభ్యర్థి శాంతమ్మకు ఘన స్వాగతం

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రానున్న పార్లమెంటు ఎన్నికలలో హిందూపురం పార్లమెంటు స్థానానికి వైకాపా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శాంతమ్మకు మంగళవారం మండల కేంద్రంలో వాల్మీకి నాయకులు ఘన స్వాగతం పలికారు. మంగళవారం మండల పరిధిలోని దొరిగల్లు పంచాయతీలో ధర్మవరం శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమానికి హాజరు కావడానికి మొదటి సారిగా మండలానికి ఆమె రావడంతో వైకాపా నాయకులు వాల్మీకులు స్వాగతం పలికారు. అనంతరం స్థానిక వాల్మీకి విగ్రహా నికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డితో కలిసి ఆమె పూల మాలలు వేశారు. అనంతరం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



# కార్యకర్తలే పార్టీకి కొండంత రక్ష

- ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది
- ప్రభుత్వంపై పోరాడుదాం.. తెదేపాను గెలిపిద్దాం
- నిజం గెలవాలి యాత్రలో నారా భువనేశ్వరీ
- కదిరిలో ప్రకాశ్ కుటుంబానికి పరామర్శ



కదిరిలో కార్యకర్త కుటుంబానికి చెక్ అందజేస్తున్న నారా భువనేశ్వరీ

**కదిరి, మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ సమయంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తమపై చూపిన ఆరాభిమానాలు మరువలేవని.. కార్యకర్తలే మాకు కొండంత బలమని తెదేపా అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరీ తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ నారా భువనేశ్వరీ కొనసాగిస్తున్న నిజం గెలవాలి యాత్ర మంగళవారం కదిరి నియోజకవర్గంలో కొనసాగింది. కదిరి రూరల్ మండలంలోని కట్ల తండా వద్ద తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో తెదేపా నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కదిరి పట్టణంలో యాత్ర చేరుకోగా, కొనేరు సర్కిల్ వద్ద మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ల మీదుగా 8వ వార్డులో మృతి చెందిన కార్యకర్త ప్రకాశ్ ఇంటికి చేరుకొన్నారు. ప్రకాశ్ చిత్ర పటానికి భువనేశ్వరీకి పూల మాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు రూ. 3లక్షల చెక్కు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం భువనేశ్వరీ మాట్లాడుతూ చంద్రబాబుపై ప్రభుత్వం కక్ష సాధింపుకు పాల్పడిందని, అన్యాయంగా అక్రమంగా అరెస్ట్ చేసి, 53రోజుల పాటు తెదేపా కుటుంబ సభ్యులు తమపై చూపిన ఆధరణ జీవితాంతం గుర్తుండిపోతాయన్నారు. కలిసి కట్టుగా ప్రభుత్వంపై పోరాడం చేయాలని, పార్టీ జెండాను రెపరెపలాడించాలని సూచించారు. అనంతరం బాలికల వసతి గృహానికి చేరుకొని , వారితో సెల్ఫీ దిగారు. అనంతరం యాత్ర ముందుకు సాగింది. అనంతరం రైల్వే స్టేషన్‌లో మహిళలు పెద్ద ఎత్తున చేరుకోవడంతో కాన్వాయ్‌నుండి దిగిఅభివాదం చేస్తూ ముందుకు సాగారు. తెదేపా శ్రేణులు, మహిళలు కరచాలనం చేయడానికి ఎగబడ్డారు. నల్లచెరువు మండలం మీదుగా తనకల్లు మండలం కొర్తికోట గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త కుటుంబాన్ని, అనంతరం కదిరి రూరల్ మండలం ముష్టిపల్లి తెదేపా కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించారు. తలుపులలో మృతి చెందిన తెదేపా కార్యకర్త కటుంబానికి పరామర్శించి, అన్ని విధాలుగా ఉండగామని భరోసా కల్పించారు. రాత్రి కదిరి రూరల్ మండలంలోని అనంతపురం రోడ్డులో ఉన్న హరీష్ పాఠశాలలో బస చేశారు. కార్యక్రమంలో తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్, మాజీ మంత్రి పరిటాల సునీత, జిల్లా అధ్యక్షులు బి.కె. పార్థసారథి, సింగనమల ఇనాచార్జ్ బండారు శ్రావణి, ఎమ్మెల్సీ అనురాధ, తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## ఎన్నికల ఏర్పాట్లకు సన్నద్ధం కావాలి

### - జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల 2024 షెడ్యూల్ ఎప్పుడైనా ప్రకటించే అవకాశం ఉందని, ఎన్నికల ఏర్పాట్లకు అధికారులు అన్ని రకాల సన్నద్ధత కావాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. మంగళవారం ఉరవకొండ అసెంబ్లీ నియోజక వర్గ పట్టణ కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల ముందస్తు ఏర్పాట్ల లో భాగంగా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలను చేశారు. నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. ఏర్పాట్లలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, అనంతరం బ్యాలెట్ బాక్సు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ లలో ఎలాంటి ఆటంకాలకు తావు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల నియోజకవర్గ నోడల్ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికలకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు చేపట్టేందుకు అన్ని రకాల సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్వో శిరీష, డి.ఎస్.పి శివ భాస్కర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో అమృతరాజ్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ మునీంద్ర, సీనియర్ నాయకులు సాయి, వంశీకృష్ణ పాల్గొన్నారు.

## వెంకటేశ్వర ఆలయంలో నీటి వసతి ఏర్పాటు

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** పుట్టపర్తి శాసనసభ సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సౌజన్యంతో బుక్కపట్నం చెరువులో గల వరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎంపీపీ నిధులతో బోరువేపించి దశాబ్దాలుగా ఉన్న నీటి సమస్యను తీర్చారు గత కొద్దిరోజుల క్రితం చౌడేశ్వరి ఆలయంలో కూడా ఎంపీపీ నిధులతో బోరువేపించిన విషయం విధితమే ఈ సందర్భంగా ఎంపీటీసీ నీలూరి పద్మావతి ఈశ్వర్ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో నిత్యం శుభకార్యాలు జరుగు వెంకటేశ్వర స్వామి ఆలయంలో దశాబ్దాలుగా నీటి సమస్య ఉండేదని బుక్కపట్నం గ్రామ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే శ్రీధర్ శ్రీధర్ రెడ్డి దృష్టికి గ్రామ ప్రజలు ప్రజలు సమస్య తేవడంతో స్పందించిన ఎమ్మెల్యే ఎంపీపీ గ్రాంట్ కింద బోర్లు వేపియమని ఆదేశించారని రెండు ఆలయాలో బోర్లు వెపించటం ద్వారా దశాబ్దాలుగా ఉన్న నీటి సమస్య తీరిందన్నారు 14 సంవత్సరాలు అధికారంలో ఉన్న తెలుగుదేశం నాయకులు కొబ్బరికాయలు కొట్టడానికి పొర్లుదండాలు పెట్టడానికి తప్ప ఏనాడూ దేవాలయాల అభివృద్ధి కోసం కృషి చేయలేదన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నీలూరి పద్మావతి ఈశ్వర్ యువ నాయకులు చిట్ర నారాయణ స్వామి శ్రీనివాస్ రెడ్డి జానకంపల్లి ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి బట్ల కేశప్ప రాజు బీసీ నాయకులు అగ్రహారం బాబు కార్యకర్తలు చింత కాయల నరేష్ ఇర్ఫాన్ తదితర వైసిపి నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మస్జీద్ నిర్మాణానికి రూ. 2.25 లక్షలు విరాళం..



**కదిరి, మేజర్ న్యూస్ :** ముదిగుబ్బ మండలం కేంద్రం లోని మసీదు-ఏ ఖుబా నిర్మాణానికి మంగళవారం చాంద్ బీ మెమోరియల్ ట్రస్ట్ అధినేత , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లయన్ ఖాసింఖాన్ రూ. 75 వేలు విరాళం మసీదు కమిటీ సభ్యులకు అంద జేశారు. అదేవిధంగా ముదిగుబ్బ మండలంలోని ఆయన స్వగ్రా మం నాగా రెడ్డి పల్లి గ్రామంలో మసీదు ఏ ఖుబా నిర్మాణానికి రూ.50,000 వేలు, వృద్ధాశ్రమానికి రూ. 25,000 వేలు, అలాగే కదిరి రూరల్ మండలం ముత్యాల చెరువు గ్రామం నందు బయరెడ్డి నెల్కొల్పిన వృద్ధాశ్రమంకు రూ. 25000 వేలు విరాళం అందజేశారు. ఈ సం దర్భంగా లయన్ ఖాసింఖాన్ మాట్లా డుతూ తాను చిన్న తనంలోనే పేదరికంతో జన్మించానని పేదల కష్టాలు తాను స్వ యంగా చూశానని తన తల్లి ఎంతో చెమట వచ్చి ఉన్నత విద్యా భ్యాసం అందించారని, పేదలకు సేవా చేయా లన్న తలంపుతో తన తల్లి యొక్క జ్ఞాపకార్థం గత 20 సంవత్సరాల క్రితం చాంద్ బి మెమో రియల్ ట్రస్టు నెలకొల్పి ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు . పేదల కోసం పేద వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తానని దేవుని ఆశీస్సులతో ఊపిరి ఉన్నంతవరకు తమ ట్రస్ట్ ద్వారాసేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తానని చెప్పారు. పేదలకు ఏ కష్టం వచ్చినా తాను ఉన్నాడంటూ భరోసా నిస్తూ ప్రజల పక్షాన వారికి అండగా నిల చడంలో లయన్ ఎప్పు డు ముందు వరుసలో ఉంటారని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం లు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్స్‌కి 252 మంది విద్యార్థులు గైర్హాజరు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు మంగళవారం జిల్లా వ్యాప్తంగా 53 కేంద్రాలలో జరిగాయి. ఉదయం జరిగిన ప్రాక్టికల్స్ పరీక్షలకు 3865 విద్యార్థులకు గాను 3709 విద్యార్థులు హాజరు కాగా 156 మంది గైరహాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన ప్రాక్టికల్స్ పరీక్షలకు మొత్తం 2, 932 మంది విద్యార్థులకు గాను 2866 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు, 66 మంది విద్యార్థులు గైరహాజరయ్యారు. 23 పరీక్ష కేంద్రాలను ఇంటర్మీడియట్ పరీక్షల విభాగం కన్వీనర్, డీసీ సభ్యులు, ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ చేశారు.



## 18 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత..

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** ప్రజా పంపిణీ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని విజిలెన్స్ సిఐ సాయికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం బుక్కరాయసముద్రం మండలం విజయనగర గ్రామంలో అధికారులు దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో రూ.79,200 విలువచేసే 18 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యాన్ని, ఇంట్రా వి30 వాహనం నెం. ఏపీ39-యుఎన్-8780 వాహనాన్ని జప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు బుక్కరాయసముద్రం మండలం సి ఎస్ డి టి కి అప్పగించినట్లు సాయికుమార్ తెలిపారు. వాహన డ్రైవర్, బియ్యం యజమాని సాకే వీరప్ప, వాహన యజమాని జి. పవన్ కళ్యాణ్ లపై బుక్కరాయసముద్రం పోలీసు స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ టి. రాజశేఖర్ , సిఎస్‌డిటిఎం. నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో రైతు బిడ్డ ప్రతిభ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జేఈఈ మెయిన్స్ లో రైతు బిడ్డ ప్రతిభ కనబరిచా రు. బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన పాలగిరి లక్ష్మి రెడ్డి కుమారుడైన పి.సతీష్ కుమార్ రెడ్డి ఇటీవల నిర్వహించిన జేఈఈ మెయిన్స్ లో 99.99 పర్సంటేజ్ తో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించి దేశ స్థాయిలోనే మంచి ప్రతిభను కనబరిచడం తో తల్లిదండ్రులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థికి స్వీట్లు తినిపించి సంబరాలు చేసుకుంటున్నారు.



# విద్యార్థులు తిరగబడితే కానీ వైసీపీకి బుద్ధి రాలేదు

-రాజకీయ పబ్లిసిటీ కోసం విద్యార్థులతో ఆడుకుంటారా

-విద్యార్థి సంఘాలంటూ పిల్లలను మోసం చేస్తారా

-ఎమ్మెల్యే కేతిరెడ్డి తీరుపై బీజేపీ నాయకులు ఫైర్



ధర్మవరం మేజర్ న్యూస్ ప్రజలే కాదు విద్యార్థులు కూడా వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి పై తిరగబడితే గాని బుద్ధి రాలేదని బిజెపి నాయకులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. స్థానిక పార్టీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో బిజెపి రూరల్ అధ్యక్షులు చిగిచేర్ల అరవింద్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు తుంపర్తి పరమేష్, గాట్లురు చంద్ర తదితరులు మాట్లాడారు. విద్యార్థి ప్రగతి జగనన్నతో సాధ్యం సదస్సును నిర్వహించారని, ఆసదస్సు వల్ల రాజకీయ లాభం పొందాలని చూశారన్నారు. అయితే ఆ సదస్సులో విద్యార్థుల నుంచి ప్రతిఘటన ఎదురైందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులను పట్టణంలో రెండు కిలోమీటర్లు ఎర్రటి ఎండలో తిప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువులకోసం పంపితే ఇలాంటి రాజకీయ సదస్సులు నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. ఈ సదస్సులో రాష్ట్ర ప్రభుత్వంపై, సీఎంజగన్, ఎమ్మెల్యేకేతిరెడ్డిపై మొహం మీద నిలదీయడం చూస్తుంటే వైసీపీ ప్రభుత్వం పై ప్రజలు ఏ స్థాయిలో చిత్కరించుకుంటున్నారో తెలుస్తోందన్నారు. 16వ వార్డు కౌన్సిలర్ ఈ సదస్సులో విద్యార్థులతో డ్యాన్స్ లు చేయడం సిగ్గు అనిపించలేదా అంటూ మండిపడ్డారు. గుడ్ మార్నింగ్ లో బీఈడీ పూర్తీ చేసిన నిరుద్యోగి రాష్ట్రంలో ఇంతవరకు ఉద్యోగాలు ఇవ్వలేదని కేతిరెడ్డిని అడిగితే విద్యార్థులకంటే ఉపాధ్యాయులే ఎక్కువగా ఉన్నారని మరెందుకు డీఎస్సీఅని చెప్పడం బాదాకరమన్నారు.దౌర్జన్య ప్రభుత్వాన్ని రాబోవు రోజుల్లో నిరుద్యోగులే కూల్చివేస్తారన్నారు.ప్రతిపక్షాలపై దాడులు చేసేవారు విద్యార్థిసంఘాలుగా ఎలా అవుతారని వారు ప్రశ్నించారు. పెళ్లిలై పిల్లలు పుట్టిన విద్యార్థి సంఘాలు ఎలా అవుతారని వారు ప్రశ్నించారు. కళాశాల యాజమాన్యాలు తమ విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాల్సింది పోయి వైసీపీకి కొందరు తొత్తులుగా మారి పిల్లల జీవితాలతో ఆడుకోవడం సరికాదన్నారు. మీ పిల్లలు మాత్రం మీ ఇంట్లోనే ఉండాలి బయట పిల్లలు మాత్రం ఎర్రటి ఎండకి ఇబ్బంది పడాల ఇదేమి న్యాయమంటూ వారు ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలలో విద్యార్థులే మిమ్మల్ని ఓడించి ఇంటికి పంపుతారని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు డిష్ రాజు, నాయకులు చిలకం సూర్యనారాయణ రెడ్డి నారాయణ స్వామియాదవ్, రాప్తాటిరాము, నబీరసూల్, మార్కెట్ట హీం, గంధమనేని నారాయణస్వామి పాల్గొన్నారు.

# నేడు నారా భువనేశ్వరి ధర్మవరం నియోజకవర్గానికి రాక

-భువనేశ్వరి ఆధ్వర్యంలోచేనేత మహిళా ఆత్మీయ సదస్సు

-విజయవంతం చేయాలని టిడిపి శ్రేణులు పిలుపు

**ధర్మవరం మేజర్ న్యూస్..** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి బుధవారం ధర్మవరం నియోజకవర్గానికి వస్తున్నారు. నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక వందలాదిమంది అభిమానులు మృతి చెందారు. వారి కుటుంబాలను ఓదార్చే కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమాన్ని తలపెట్టారు. బత్తలపల్లి మండలం సంజీవపురంలో ఇరువురు మృతిచెందగా వారి కుటుంబాలకు వెళ్లి సభ్యులను బుధవారం ఉదయం 10 గంటలకు పరామర్శించి ఆర్థిక సాయం అందజేయనున్నారు. అనంతరం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు నిజం గెలవాలి అనే కార్యక్రమం ద్వారా ధర్మవరం పట్టణంలో గల గాంధీ నగర్ నందు ఉన్నటువంటి శ్రీ మారుతీ రాఘవేంద్ర స్వామి కళ్యాణమండపం నందు చేనేత మహిళలతో ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశమునకు ధర్మవరం నియోజకవర్గంలో గల చేనేత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని చేనేత, మహిళ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ



కార్యక్రమమునకు రాష్ట్ర ఎమ్మెల్సీ మన చేనేత ఆడపడుచు పంచుమర్తి అనురాధ ,మాజీ మంత్రివర్యులు పరిటాల సునీతమ్మ ,ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ అభ్యర్థి పరిటాలశ్రీరామ్ ఈ కార్యక్రమమునకు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. కావున ధర్మవరం నియోజకవర్గంతో పాటు, ధర్మవరం పట్టణంలో గల 40 వార్డులలో ఉన్నటువంటి చేనేత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నారా భువనేశ్వరి గారి చేనేత మహిళ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నామన్నారు.

# గుండుమల తిప్పేస్వామికి ఎంపి టికెట్ కేటాయించండి

-ధర్మవరం టీడీపీ సాధికార సమితి అధ్యక్షులు పోసిన శ్రీనివాసు యాదవ్



**ధర్మవరం మేజర్ న్యూస్** మడకశిర తెలుగుదేశం నియోజకవర్గానికి పార్టీ చెందిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ యాదవ సామాజిక వర్గ నాయకుడు గుండుమల తిప్పేస్వామికి హిందూపురం పార్లమెంట్ ఎంపి టికెట్ కేటాయించాలని జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు మరియు ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడుకు ధర్మవరం టీడీపీ సాధికార సమితి అధ్యక్షులు పోసిన శ్రీనివాసు యాదవ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల పరిధిలోని బిల్వంపల్లి గ్రామంలో టీడీపీ యాదవ సంఘం టీడీపీ నేతలు తో కలసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని అన్ని విధాలుగా బలోపేతం చేసి రాష్ట్ర స్థాయిలో పార్టీ కార్యకలాపాల్లో టాప్ టెన్ లో నీలబెట్టిన దీటైన నాయకుడికి ఎంపి టికెట్ కేటాయించాలని వారు కోరారు. దేశంలో స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా కూడా ఇప్పటివరుకు మడకశిర నియోజకవర్గానికి ఏ పార్టీ కూడా ఎంపి టికెట్ కేటాయించిన దాఖలాలు లెవన్నారు. గతంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్గా పనిచేసిన గుండుమల తిప్పేస్వామికి ప్రతి నియోజకవర్గంలో సత్సంబంధాలు కలిగి ఉండడంతో పాటు ప్రజలు కూడా అతనిని అదరించేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. మూడు సాన్లు ఎమ్మెల్సీగా విధులు నిర్వహించడంతోపాటు అధికార పార్టీ వైసిపి అగడాలను ఎదుర్కోవడంలో దీటైన నాయకుడు గుండుమల తిప్పేస్వామిని పార్టీ అధినాయకత్వం అయన సేవలను గుర్తించి తక్షణం ఎంపి టికెట్ కేటాయించాలని వారు కోరారు... ఈ సమావేశంలో , ఉపాధ్యక్షులు బాలా ఓబులేసు, ముద్దనపల్లి బాల ఆంజనేయలు యాదవ్, కిస్ట, బాబు, రవి, నరసింహులు, సత్యమయ, చిన్నగా ని సూర్య ప్రకాష్ , సత్యమయ్య యాదవ్ పాల్గొన్నారు

## నాయి బ్రాహ్మణులకు కమిటీ హాల్ కోసం భూమి పూజ

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని స్థానిక కాలేజీ సమీపంలో నాయి బ్రాహ్మణులకు కమిటీ హాల్ కోసం ఎంపీ నిధులు 10 లక్షలు మంజూరయ్యాయి. ఇందుకు మంగళవారం మండల వైసీపీ నాయకులు బాల రమేష్ బాబు, మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు భూమి పూజ నిర్వహించారు. నాయి బ్రాహ్మణులకు ఉపయోగపడుతుందని వారు ఇందులో సమావేశాలు నిర్వహించుకోవడానికి అనుకూలంగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ అధ్యక్షులు రామేశ్వరుడు, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, అలవకుండా అశోక్, తూటాలపల్లి సర్పంచ్ సంజీవ రాయుడు, అలవకుండా చందు, మగ్గం రామకృష్ణ, లక్ష్మీనారాయణ, రంగా, చిన్న, నాయి బ్రాహ్మణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు కొండంత అండ.. మన జగనన్న

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆడపడుచులకు ఒక అన్నగా, కొండంత అండ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిలుస్తున్నారని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ అన్నారు. పట్టణంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా నాలుగవ విడుత కార్యక్రమానికి ఆమె హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలోను అభివృద్ధి చెందాలని, మహిళ అభివృద్ధి చెందితే కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి చెందుతుందన్న లక్ష్యంతో వారికి చేయుతనందించే అన్ని కార్యక్రమాలను దేశంలో ఎక్కడా లేని విధంగా మన ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారన్నారు. దీని వల్ల మహిళా సాధికారిత సాధించడానికి అమ్మ ఒడి, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం, తక్కువ వడ్డీకే డ్వాక్రా రుణాలు వారి పిల్లల విదేశీ చదువు ఆర్థిక సహాయం, మహిళల పేరిట గృహ నిర్మాణాలు వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి వారికి అండగా దండగా నిలుస్తున్నారన్నారు. అయితే ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు బూటకపు హామీలతో ప్రజలను మోసం చేయడానికి సిద్ధమవుతున్నారని, వారి బూటకపు మాటలను యావత్తు మహిళాలోకం గమనిస్తు, తగిన బుద్ది చెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు. ఎన్ని కూటములతో జతచేరి వచ్చిన ఆడపడుచుల ఆదరణ జగన్‌కే దక్కుతుందని మరోసారి ఈ రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడానికి సిద్దంగా ఉన్నారని ఆమె తెలుపుతూ డ్వాక్రా మహిళలకు మెగా చెక్కును అందజేస్తు థ్యాంక్యూ సిఎం వారి చేత పలికించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జయరాం నాయక్, ఎంపిపి ప్రమీల నరసింహమూర్తి, స్థానిక సర్పంచ్ సరోజా నాగేనాయక్, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శివారెడ్డి, సింగల్‌విండో





అధ్యక్షులు శంకర్‌రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నూర్ మహమ్మద్, రఘురామిరెడ్డి, రాజేంద్రప్రసాద్, వైస్ ఎంపిపిలు నాగభూషణ్ రెడ్డి, రామలక్ష్మి, అగ్రి చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మినరసు, పట్టణ అధ్యక్షులు ధనుంజయరెడ్డి, సర్పంచులు రామాంజినేయులు, వాసునాయక్, నర్సిరెడ్డి, నాయకులు గంగంపల్లి నాగభూషణ్‌రెడ్డి, రంగారెడ్డి, సత్యనారాయణతో పాటు అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**స్కూల్ ఆవరణంలో సమావేశం..** ఇక్కట్లు పడ్డ విద్యార్థులు : వైఎస్సార్ ఆసరా 4వ విడుత కార్యక్రమాన్ని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేయడంతో విద్యార్థులు ఇక్కట్లు పడ్డారు. అలాగే సమావేశం కొరకు మైకులను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడంతో పాటు సమావేశానికి వచ్చిన మహిళలకు భోజన సౌకర్యాలు వంటి ఏర్పాట్లు చేశారు. దీని కారణంగా విద్యార్థులకు పలు ఇబ్బందులకు గురయ్యారు. సౌండ్ సిస్టమ్ వల్ల తరగతులు దాదాపుగా నిలిపివేయాల్సి రావడంతో, పాఠశాలలో పనిదినాలలో ఇటువంటి సమావేశాలు ఏర్పాటు చేయడం ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పని వేళల్లో ఇటువంటి కార్యక్రమాలు స్కూల్లో ఏర్పాటు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు అధికారులను కోరుతున్నారు. పనిదినాలలో ఈ సమావేశం ఏర్పాటు చేయడం సరికాదని, వైఎస్సార్‌సిపి నాయకుల చర్యలపై పలువురు విమర్శించారు.

# రత్నగిరి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ చరిత్ర తెలుసుకోండి



రొళ్ల, మేజర్ న్యూస్: రొళ్ల మండలంలోని రత్నగిరిలో సుప్రసిద్ధ పురాతన చారిత్రక ఆద్యాత్మిక మహాక్షేత్రమైన రత్నగిరి సుబ్రహ్మణ్య స్వామి ఆలయానికి ఒక ప్రత్యేక చరిత్ర ఉందని అక్కడి చారిత్రకారులు తెలియజేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.కొన్ని శతాబ్దాల క్రితం ఒక మహాసంస్థానపు రాజధాని రత్నగిరి నగరం వైభవోపేతమైనది, సుసంపన్నమైనది ఎన్నో విశిష్టలతో విరాజిల్లింది. ప్రదాన రత్నగిరి నగరం చుట్టూ శత్రుదుర్భేద్యమైన పెద్ద కోట ఉంది. కోటలో ప్రవేశించుటకు నాలుగు దిక్కులలో నాలుగు మహాద్వారాలు కలవు. అందులో దక్షిణ ద్వారపు ప్రవేశ మార్గంలో ఎడమవైపున ఒక పెద్ద పుట్ట ఉంది. ఆ పుట్టలో పురాతనమైన మహిమాన్వితమైన దైవసర్పం ఉంది. ఆసర్పం ఆపుట్ట పరిసర ప్రాంతాలలో సంచరిస్తుంది. గ్రామ ప్రజలు చాలామంది దానిని చూసినారు. అది వారి కంటపడిన తర్వాత వారికి ఏదోవిధంగా అదృష్టం కలిసొచ్చి జీవితంలో భాగుడినారు. అప్పటినుండి ఆపుట్టకు భక్తిశ్రద్ధలతో పూజలు చేసేవారు, సాయంత్రం ఆపుట్టవద్దకు గిన్నెలో పాలు పెట్టేవారు,పుట్టలోని పాము ఆపాలను తాగేది ఉదయానికి ఖాళీ అయిన గిన్నెను తెచ్చుకొనేవారు. ఇలా రత్నగిరి మరియు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు భక్తిశ్రద్దలతో కొలిచేవారు. ఒకరోజు మదలూరు నుండి అటువైపుగా వెళుతున్న గొర్రెల వ్యాపారులు దారిమధ్యన చీకటి పడడంతోఅలసిపోయిన ఆ బాటసారులు ఆపుట్టను గమనించక ఆరాత్రికి అక్కడే నిద్రపోయారు. ఉదయం నిద్రలేచి గమనిస్తే పక్కనే భయంకరమైన పెద్ద పుట్ట పక్కనే ఉంది. ఆపుట్ట మహిమ గురించి స్థానికులు ఆబాటసారులకు తెలియజేశారు. అది విన్న బాటసారులు భక్తిశ్రద్ధలతో పుట్టకు నమస్కారించి "స్వామి మాకు తెలియక రాత్రి ఇక్కడ నిద్రించాము. తద్వారా మానుండి ఏమైనా అపచారం జరిగి ఉంటే మన్నించు, మేము చేస్తున్న ఈ వ్యాపారంలో మంచి లాభాలు వస్తే నీకు గుడికట్టిస్తాము అని మక్కుకొని వెళ్ళిపోయారు. వారి వ్యాపారంలో వారికి మంచి లాభాలు వచ్చాయి. వారు భక్తిశ్రద్దలతో పుట్టకు రాతి మంటపం కట్టించి భక్తిశ్రద్దలతో కలవడం మొదలుపెట్టారు. ఇలా దినదినాభివృద్ధిగా భక్తుల సంఖ్య పెరిగింది. ఇదే రత్నగిరిలో నివసిస్తున్న బ్రహ్మణుల ఇలవేల్పు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుడు కాబట్టి వారి ఆద్వర్యంలో గ్రామస్థులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజల సహకారంతో దశాబ్దాల క్రితం గుడిని నిర్మించి, శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల శిలా విగ్రహాలను ప్రతిష్టించి భక్తిశ్రద్దలతో పూజించారు. తర్వాత కాలంలో స్వామి వారికి కళ్యాణోత్సవం, రథోత్సవం జరిపించాలని సంకల్పించారు. అప్పటినుండి గ్రామస్థులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, భక్తుల సహకారంతో ప్రతి సంవత్సరము మాఘమాసంలో శుద్ద శష్ఠి రోజున అంగరంగ వైభ వంగా స్వామి వార్ల బ్రహ్మరథోత్సవం జరుగుతుంది. ప్రతి అమావాస్య, పౌర్ణమి, మంగ ళవారం, షష్ఠి , విశేష రోజులలో విశేష పూజలు నిర్వహిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఇలా ఈ సంవత్సరం కూడా రత్నగిరి శ్రీ సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామి వార్ల బ్రహ్మరథోత్సవ కార్యక్రమాలు మొదలైనాయి. నేడు స్వామి వార్లకు పంచామృతాభిషేకంతో వాటు విశేష పూజలు నిర్వహించారు, అంకురార్పణ, కలశస్థాపన చేశారు, సాయంత్రం ద్వజారోహణ జరుగుతుంది. రేపు శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్సవం ఘనంగా జరుగుతుంది. ఎంతో కాలంగా పెళ్ళికానివారు, వివాహ దోశం ఉన్నవారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు.

# నూతన సి.సి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



గాండ్లపెంట, మేజర్ న్యూస్ : మండలం లోని పోత వాండ్లపల్లి నుండి జీనులకుంట వరకు రూ. 53.00 లక్షలతో నూతనంగా నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డు ను ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ప్రారం భించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి సహకారం తో నేడు మనం రూ. 53 లక్షలతో 100 సంవత్సరాలు మన్నిక కలిగిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డు, కల్వర్టులను నిర్మించుకు న్నామన్నారు. దశా బ్దాల కాలం నుండి ఏమాత్రం అభివృద్ధికి నోచుకోనటువంటి నియోజకవర్గ వ్యాప్తం గా 135 గ్రామాలకు అప్రోచ్ రోడ్లను నిర్మిం చామన్నారు. ఈ రహ దారుల ద్వారా ప్రజల కు అత్యవసర సేవలను అందు బాటులోకి తీసుకొచ్చామన్నారు. జగనన్న ఆనాడు చెప్పిన మాట ప్రకారం తన తండ్రి ఆశయాలను దృష్టిలో ఉంచుకొని వారి కంటే రెండు అడుగులు ముందుకేసి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించారన్నారు. కు లం మతం వర్గం పార్టీ అన్న బేధం లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్య క్రమాలు అందజేస్తూ గ్రామ సచివాలయ వ్యవస్థలు వాలంటీర్ వ్యవస్థల ద్వారా లబ్ధిదారుని ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలను అందజేయ డం జరుగుతు న్నద న్నారు. వీటన్నిటిని చూసి ఓర్వలేని కొందరు దుష్టులు జగనన్న పై బురద చల్లే కార్యక్రమాలు చేస్తు న్నారని, ఒక అబద్దాన్ని పదే పదే చెబుతూ నిజం చేయాలని చూస్తున్నారన్నారు. అధికారం అడ్డం పెట్టుకొని గతంలో ప్రజల సొమ్మును ఇష్టం వచ్చినట్టు దోచుకుతి న్నారన్నారు. నేడు ఏ గ్రామానికి వెళ్లిన జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనిపి స్తుందని, వీటన్నిటినీ ప్రజలు గమనించి, అభివృద్ధికే పట్టం కట్టాలన్నారు.మన్నికలో ఎటువంటి రాజి పడకుండా మంచి రోడ్డున నిర్మించిన కాం ట్రాక్టర్ ను, అందుకు సహకరించిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే అభినందించారు. కార్య క్రమంలో ఎంపీపీ జగన్మోహన్, జెడ్ పి ఆప్షన్ సభ్యులు ఫయాజ్, సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

# భాగస్వామ్యం ఇస్తానని నమ్మించి మోసం చేశాడు

## – న్యాయం చేయాలని బాధితుడి ఆవేదన




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని కెవి కన్స్ట్రక్షన్స్ అధినేత వరుణ్ కుమార్ తను నమ్మించి రూ.65 లక్షలు ఇప్పించుకొని... వెంచర్లలో భాగస్వామ్యం చేశానని నమ్మించి మోసం చేశారని నగరానికి చెందిన రవీంద్ర అనే వ్యక్తి వాపోయాడు. మంగళవారం ఆయన స్థానిక ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వరుణ్ కుమార్ నగరంలోని డిమార్ట్ వెనుక వైపు ఉన్న స్థలంలో ప్లాట్లు చేపడుతున్నానని, అందులో డబ్బు ఇన్వెస్ట్మెంట్ చేస్తే 49 శాతం పార్ట్నర్ షిప్, 51 శాతం పార్ట్నర్ షిప్ తనకు ఉంటుందని చెప్పారన్నారు. అందుకు నమ్మి తాను 2019లో రూ 65 లక్షలు వడ్డీకి తెచ్చి ఇచ్చానని, ఆ తర్వాత కొన్ని నెలలకు వరుణ్ కుమార్ పార్టనర్షిప్ వద్దని, తానే సొంతంగా నిర్మాణం చేపడతానని చెప్పి చెప్పారన్నారు. తనకు ఇవ్వాల్సిన రూ. 65 లక్షలు ఇవ్వమని అడిగితే ఇస్తానులే అని నిర్లక్ష్యం చేస్తూ ఇంతవరకు కేవలం రూ. 19 లక్షలు మాత్రమే ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పుడు పార్ట్నర్షిప్ ఇవ్వకుండా, డబ్బులు ఇవ్వకుండా మనోవేదనకు గురి చేస్తున్నాడని, డబ్బులు తెచ్చిన చోట వడ్డీలకు పెరిగిపోయి తన ఆస్తులుఅమ్మి అప్పులు తీర్చాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. జిల్లా అధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని బాధితుడు రవీంద్ర కోరుతున్నాడు.

# భారత్ బంద్ను జయప్రదం చేయండి



రాయదుర్గం టౌన్ మేజర్ న్యూస్: ఈనెల 16న దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప ,సిపిఎం తాలూకా కార్యదర్శి సిపిఐ తాలూకా కార్యదర్శి నాగార్జున పిలుపునిచ్చారు. మంగళవారం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు.కేంద్ర స్కీం లకు బడ్జెట్ ను తగ్గించొద్దు స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలి ఆ హామీని పట్టణాలకు విస్తరించేలాగా చేయాలి పని దినాలను పెంచాలన్నారు. ప్రతి కూలీకి 600 రూపాయలు ఇవ్వాలి నాలుగు లేబర్ కోడ్స్ ఎన్ఐపి చట్టం మరియు విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలన్నారు.జాతీయ కార్మిక సంఘాలు.అదేవిధంగా దాదాపు 550 రైతు సంఘాలకు ప్రాతినిథ్యం వహిస్తున్న కిసాన్ సంయుక్త మోర్చా అఖిల భారత వ్యవసాయ వ్యవసాయ సంఘం మరియు వ్యవసాయకార్మిక సంఘం. కౌలుదారుల సంఘం. జాతీయ సమ్మె గ్రామీణ బందుకు 16న పిలుపునిచ్చాయి.ఈ సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గం లో కూడా 16న జరుగు దేశ వ్యాప్తంగా నిరసనలను కార్మిక. ఐక్యత కోసం జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాలూకా సహాయక కార్యదర్శి గురుస్వామి, ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు, తిప్పేస్వామి, ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోట్రెష్ ,సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు అభి, అంజి ,మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి పార్వతి, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ నాయకురాలు ఏ ఐ వై ఎఫ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ,ఎస్టీ ఐక్యవేదిక నాయకుల ఆమరణ నిరాహారదీక్ష విరమణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలను పెంచాలని, ఏజెన్సీలను రద్దుచేసి వర్కర్లందరూ ఆప్కాస్ లోకి చేర్చాలని, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని కలెక్టరేట్ ఎదుట ఎస్టి ఐక్యవేదిక ఆధ్వర్యంలో రెండవ రోజు కొనసాగింది. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో కలెక్టరేట్ ఏవో దీక్షా శిబిరానికి వచ్చి ఐక్యవేదిక నాయకుల డిమాండ్లను వినతి పత్రం ద్వారా తీసుకుని ఈ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వారం రోజుల్లోపరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆయన దీక్షలో కూర్చున్న ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యం శాంతకుమార్ , జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ ,జిల్లా ప్రధానకర్యదర్శి మురళీకృష్ణకు నిమ్మరసం చేసి దీక్షలను విరమింప చేశారు. అంతకుముందు దీక్షలో ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మధుప్రసద్ , మాదిగ మహా శక్తి రాష్ట్ర అధ్యక్షులు కేపీ నారాయణస్వామి, బీజేవైఎం నాయకులు తోట సూర్య, రైజింగ్ రాజశేఖర్ హాజరై మాట్లాడుతూ జిల్లాలో అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలపై అనేకమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కాకపోవడంతోనే దీక్షకు కూర్చున్నట్లు తెలిపారు. గురుకుల పాఠశాలలో సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లకు నెలలు తరబడి వేతనాలను సేవా సుప్రీం ఏజెన్సీ ఇవ్వలేదని, నెలలో కనీసం ఒక్క సెలవు కూడా ఇవ్వకుండా వర్కర్లను ఇబ్బందులకు గురి చేస్తు న్నారని తెలిపారు. అక్కడ పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 23 వేల డీఎస్సీ పోస్టులతో మెగా నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జయరామ్ , కులయప్ప, బీజేపీ నాయకులు, గౌతమ్, గంగాధర్ నాగేంద్ర,వెంకటేష్ , రామంజీ వర్కర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థి నాయకుడి మృతికి నివాళి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :ఎస్కేయూ మాజీ విద్యార్థి, విద్యార్థి నాయకుడు వెంకట్రాముడు అనారోగ్యంతో నాలుగు రోజులు క్రితం మృతి చెందాడు. మంగళవారం ఎస్కేయూ యూనివర్సిటీ ఆవరణంలో వెంకట్రాముడు సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట రాముడు చిత్రపటానికి విద్యార్థి నాయకులు పూలమాలలు నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ వెంకటరాముడు బ్రతికున్నప్పుడు అనేకమందికి ఎన్నో విధాలుగా సేవ చేసి ముఖ్యంగా యూనివర్సిటీ నందు పని కోసం సుదూర ప్రాంతాల నుంచి ఎవరొచ్చినా వారిని ఆప్యాయంగా పలకరించి వారికి భోజన వసతి వసితిని కల్పించడంలో ఆయన ముందున్న విషయాన్ని నాయకులు కొనియాడారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యానికి గురై తమ వెల్దుర్తి లో ఉంటూ ఆయన తుది శ్వాస విడిచాడని తెలిపారు.



ఆయన మరణం చాలా బాధాకర మంటూ వాపోయారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేమన ,కల్లప్ప , ప్రతాప్, సుబ్బరాయుడు, నాగేంద్ర, నాయక్, వంశీకృష్ణ స్నేహితులు పాల్గొన్నారు.

# అధిష్టాన నిర్ణయంమేరకే అభ్యర్థి ఖరారు

## – తెలుగుదేశం పార్టీ పరిశీలకులు గుర్రప్ప నాయుడు

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** అధిష్టానం నిర్ణయం మనకు అభ్యర్థి ఉంటారని తెలుగుదేశం పార్టీ గుర్రప్ప నాయుడు అన్నారు. మంగళవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ శంఖారావం మద్దతుగా నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకులు కార్యకర్తలు కలిసి భాయి బహిరంగ సభను ఏర్పాటు చేశారు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ అశోక్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ పదసేలకుడు గుర్రప్ప నాయుడు తో పాటు టూ మాన్ కమిటీ సభ్యులు ఆలం నర్సా నాయుడు ముంటిమడుగు కేశవరెడ్డి బుక్కరాయసముద్రం మాజీ జడ్పిటిసి కాటప్ప గారి రామలింగారెడ్డి హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారమే రాష్ట్ర మొత్తం మీద 175 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటిస్తాదన్నారు. ఎవరో చెప్పిన మాటలు విని మండల గ్రామాలలో విభేదాల సృష్టించకుండా పార్టీకి పనిచేయాలన్నారు కొంతమంది కావాలని పార్టీని చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారు అటువంటి వారి మాటలు ఏ కోశానా పట్టించుకోకుండా అందరూ ఐకమత్యంతో సైకిల్ గుర్తుకి ఓటు వేసి సింగనమల నియోజకవర్గంలో విజయ్ నిలబెట్టిన అభ్యర్థిని అత్యంత మెజార్టీతో గెలిపించి రాష్ట్రంలో చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయాలని కంకణం కట్టుకొని పనిచేయాలన్నారు రాష్ట్రంలోని చేపట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సైకో ప్రవర్తిస్తున్నారని అని విమర్శించారు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ ఐకమత్యంతో ఉండి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని అధికారం తెచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో శ్రీధర్ బాబు, దండు శ్రీనివాసులు, డేగల కృష్ణమూర్తి నియోజకవర్గంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన మాటను నెరవేర్చిన జగనన్న

## – హిందూపురం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక

లేపాక్షి మేజర్ న్యూస్:– అక్క చెల్లెమ్మల కు ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చిన ముఖ్యమంత్రి జగనన్న అంటూ హిందూపురం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక వెల్లడి. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం ముందు మంగళవారం నాడు మహిళా సంఘాలకు 4వ విడత వైయస్సార్ ఆసరా వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందూపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2019 సార్వత్రిక ఎన్నికలలో అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన హామీ ప్రకారం జగనన్న నెరవేర్చారన్నారు. లేపాక్షి మండలంలోని పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు బాసటగా వై.యస్.ఆర్. ఆసరా పథకం ద్వారా నాలుగో విడత 6,619 లక్షల మంది లబ్ధిదారులకు రూ.4కోట్ల 11లక్షల 29వేల 354 రూపాయలు వారి ఖాతాలలోకి వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా జగనన్న ఇస్తున్న సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే, వలంటీర్ల వ్యవస్థ ఉండాలంటే , వర్షాలు కురవాలంటే , 25 వేల ఇళ్లు పూర్తి కావాలంటే జగనన్న రావాలన్నారు. అదేవిధంగా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని మీ బిడ్డగా,మీ అక్కగా,మీ చెల్లిగా మీ ముందుకు వస్తున్న నన్ను 2024 ఎన్నికలలో ఎమ్మెల్యే ఒక్క అవకాశం ఇవ్వండి. హిందూపురం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రతి సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తాన్నారు. ఈ సారి సార్వత్రిక ఎన్నికలలో జగనన్న మహిళలకు పెద్దపీట వేస్తూ హిందూపురం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈసారి వైఎస్ఆర్సిపి తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా టి ఎన్ దీపిక అనే నాకు,ఎంపీ అభ్యర్థిగా బోయ శాంతమ్మ కు అవకాశం ఇవ్వడం జరిగిందని కావున మహిళలు పెద్ద ఎత్తున ఓట్లు వేసి, వేయించి అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం మండలంలోని 6,619 మంది మహిళలకు మంజూరైన రూ.4కోట్ల11లక్షల29వేల354 రూపాయలు వైయస్సార్ ఆసరాకు సంబంధించిన చెక్కును విడుదల చేశారు. అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు మహిళలు పాలాభిషేకం చేశారు. అనంతరం మండల కన్వీనర్ నారాయణస్వామి జెడ్పిటిసి సభ్యులు బాణాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గం గత 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకే పట్టం కడుతున్న ప్రజల కు అభివృద్ధి కార్యక్రమాలు ఏం చేశారని ఎద్దేవా చేశారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే బాలకృష్ణ మూడు నెలలకు, ఆరు నెలలకు ఒకసారి వచ్చి వారి కార్యకర్తలు నాయకుల ఇంట్లో శుభకార్యాలు చూసుకుని వెళ్ళిపోతారని ప్రజల సమస్యలు పట్టించుకునే పాపాన పోలేదని, పీ.ఏ ల పాలన జరుగుతోందని ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఒక్కసారి వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి దీపికమ్మ గెలిపించాలని, ఎన్నికల సమయంలో ఇతర పార్టీ నాయకులు ఎన్నో బూటకపు మాటలు చెబుతారని వారి మాటలు నమ్మకుండా మరోసారి జగన్ కే ఓటేసి సీఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు.



అలాగే కొండూరు గ్రామపంచాయతీ వడ్డిపల్లి గ్రామానికి స్మశాన వాటికకు కేటాయించిన 1.29 ఎకరాల భూమిని వడ్డేపల్లి గ్రామ ప్రజలకు పట్టాను అందజేశారు. అనంతరం తిమ్మగానిపల్లిలో ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. అదేవిధంగా ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం కార్యక్రమంను ప్రారంభించారు.

### వైస్ ఎంపీపీ గైర్‌హాజరుకు కారణాలు?

అయితే ఈ కార్యక్రమానికి మండల వైస్ ఎంపీపీ అంజన రెడ్డి తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు గైరు హాజరు కావడంతో వైసీపీలో గ్రూపు రాజకీయాలు మెండుగా ఉన్నాయని మండల ప్రజలు బహిరంగంగా చర్చించుకోవడం గమనార్హం. పార్టీ పుట్టినప్పుడు నుండి పార్టీ జెండా పట్టి సేవలు చేసిన నాయకులకు తగిన స్థానం ఇవ్వకపోగా కొంతమంది దే ఆధిపత్యం నడుస్తుందని అందువల్లనే వారు అలకబుని ఈ కార్యక్రమానికి దూరంగా ఉండడం జరిగిందని అయితే ఎమ్మెల్యే అభ్యర్థి గాని మండల ముఖ్య నాయకులు గానీ ఎందుకు కలుపుకో పోలేదని వారి పార్టీ నాయకులే చర్చించుకుంటున్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ,వైస్ ఎంపీపీ లీలావతి, అగ్రిబోర్డ్ అడ్వైజరి బోర్డ్ చైర్మన్ ప్రభాకర్ గౌడ్, కోడి పల్లి సర్పంచ్ మంజునాథ్, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, జే కే ప్రభాకర్ , చలపతి , అశ్వత్థప్ప, కాంట్రాక్టర్ నారాయణస్వామి, మాధవరెడ్డి, నిషార్, ఇర్ఫాన్, నరస, గలిబి పల్లి మంజు, కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి ,ఈడిగ శ్రీనివాసులు, మైదుగోళం రామంజి, చోలసముద్రం వైస్ సర్పంచ్ చంద్ర, కల్లూరు వైస్ సర్పంచ్ సోమశేఖర్ రెడ్డి ,నాయన పల్లి మాజీ సర్పంచ్ తిప్పన్న, తదితర వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మహిళా సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# కంటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

## – రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ నరసింహులు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ప్రతి వ్యక్తి తన కంటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని, అది బాధ్యతగా తీసుకున్నప్పుడే కళ్ళు ఆరోగ్యంగా ఉంటాయని రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ శరీరానికి మెదడు, కళ్ళు చాలా ముఖ్యమని తెలిపారు. వృద్ధులు, పిల్లలు, యువతీ, యువకులు కంటి సమస్య ఉన్నవారు తప్పనిసరిగా కంటి వైద్యులచే వైద్య చికిత్సలు తప్పక అందించుకోవాలని తెలిపారు. కంటిని నిర్లక్ష్యం చేస్తే కంటికి ప్రమాదం జరిగి కంటి చూపు పోయే ప్రమాదం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల ముఖ్యంగా కళ్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మీ కంటి సంరక్షణ మీ చేతుల్లోనే ఉందని తెలిపారు. నీటి కాసులు,శుక్లము, మెల్ల, కనురెప్ప వాలుట, కార్నియల్ ఒపాసిటీ అనునవి కంటికి వచ్చే రోగాలని తెలిపారు. కంటి చూపు కు వచ్చే సమస్యలు వయస్సుతో సంబంధం లేదని తెలిపారు. నాటు వైద్యం, సొంత వైద్యం, ఆర్ఎంపీల వైద్య చికిత్సలు జోలికి పోరాదని తెలిపారు. ముఖ్యంగా చేనేత పరిశ్రమలు నమ్ముకున్న చేనేత కార్మికులు తమ కంటికి పూర్తి వెలుగునిచ్చే అవకాశం గా ఉండాలని, వీరికి ఉచిత వైద్య చికిత్సలను కూడా తాను అందిస్తున్నానని తెలిపారు. 40సంవత్సరాలు దాటిన తర్వాత కంటి చూపు మందగించడం సహజమేనని, అయితే కొందరిలో ఇంకొన్ని కంటి సమస్యలు కూడా తోడయ్యే అవకాశాలు ఉంటాయని తెలిపారు. వాటిని నివారించుకుంటూ ప్రారంభంలోనే గుర్తించగలిగితే కంటి చూపును తప్పక కాపాడుకోవచ్చునని తెలిపారు.



# మహిళా సర్వేయర్ ఆత్మహత్యాయత్నం

తనకల్లు,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని టీ. సదుం గ్రామ సచివాల యంలో పనిచేస్తున్న సర్వేయర్ విజిత మంగళవారం ఆత్మహ త్యాయత్నం చేసు కుంది. సర్వేయర్ విజిత బంధువులు తెలిపిన వివరాల మేరకు.. తహసిల్దార్ శోభా సువర్ణమ్మ విజిత ను అవమానంగా అసభ్య పదజాలంతో దూషించడం తో.. వాస్మోల్ తాగిందని, గమనించిన బంధు వులు ఆమెను తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రి కి , అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివ రాలు పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది ఈ విషయమై తాసిల్దార్ శోబా సువర్ణమ్మ ను వివరణ కోరగా భూములు రీసర్వే విషయంలో సిబ్బంది అందర్నీ ఉన్నతాధి కారులు అందించిన సమా చారం మేరకు మందలించినట్లే.. సర్వేయర్ విజితను కూడా మందలించానన్నారు.



# నేడు భాజాపా జాతీయ కార్యదర్శి సత్యకుమార్... ఉరవకొండకు రాక

## – వాల్మీకులను ఎస్టీల్లో చేర్చడంపై విస్తృత చర్చ
## – వాల్మీకి యువజన సంఘం అధ్యక్షులు సురేంద్ర

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వాల్మీకులకు ఎస్టీ హోదా కల్పించాలన్న డిమాండ్ తో దశాబ్దాల కాలంగా పోరాడుతున్న అంశం పట్ల వారితో చర్చించేందుకు భాజపా జాతీయ కార్యదర్శి సత్య కుమార్ నేడు ఉరవకొండకు రానున్నారని, నియోజకవర్గ వాల్మీకి సోదరులు పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున స్థానిక వాల్మీకి కళ్యాణ మండపానికి తరలిరావాలని వాల్మీకి యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సురేంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాదినేని లక్ష్మీనారాయణ, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి సిద్ధప్ప, వాల్మీకి యువజన సంఘం సభ్యులతో కలిసి వాల్మీకి సురేంద్ర మంగళవారం స్థానిక వాల్మీకి కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వాల్మీకులను ఎస్టీల్లోకి చేర్చాలన్న అంశాన్ని భాజపా జాతీయ కార్యదర్శి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. కర్ణాటక తో పాటు మరిన్ని ప్రాంతాల్లో వాల్మీకి, బోయలు ఎస్టీలుగా కొనసాగుతున్నట్లు గుర్తు చేశారు. మన రాష్ట్రంలో వాల్మీకి, బోయలకు ఎస్టీ హోదా కల్పించాలని దశాబ్దాలుగా ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామని, కానీ రాష్ట్రాన్ని పాలించిన అన్ని పార్టీల ప్రభుత్వాలు వాల్మీకి, బోయలను నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వాలు కేవలం తమను ఓటు బ్యాంకుగా మాత్రమే వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. గతంలో తెదేపా ప్రస్తుతం వైకాపా ప్రభుత్వాలు వాల్మీకి, బోయలను ఎస్టీల్లోకి చేర్చే అంశాన్ని కేంద్రం పరిధిలోని పార్లమెంటుకు పంపి చేతులు దులుపుకున్నట్లు పేర్కొన్నారు. చివరి ప్రయత్నంగా ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి ఎస్టీ డిమాండ్ అంశాన్ని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి పర్యవేక్షణలో భాజపా జాతీయ కార్యదర్శి సత్యకుమార్ ద్వారా తీసుకెళ్లే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే భాజపా జాతీయ కార్యదర్శి సత్యకుమార్ నేడు (బుధవారం) ఉరవకొండకు వస్తున్నారని తెలిపారు. తొలుత నియోజకవర్గ వాల్మీకి యువజన సంఘం ఆధ్వర్యంలో సత్య కుమార్ తో కలిసి అనంతపురం బళ్లారి జాతీయ రహదారి నుంచి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఉదయం 10 గంటలకు స్థానిక వాల్మీకి కళ్యాణ మండపంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వాల్మీకి ప్రతినిధులు నాయకులు పార్టీలకు అతీతంగా తరలిరావాలని వాల్మీకి సురేంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు బోయ గోవిందు, బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రెటరీ రమేష్ భాజపా మండల అధ్యక్షులు మాలపాటి హరిప్రసాద్ చౌదరి, వాల్మీకి యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

